నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 25-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 264 | పేజీలు: 4 | వెల: రూ.1/-

సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

సింగరేణి,అక్టోబర్24,(నిజం చెపుతాం) సింగరేణి కార్మికులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లించనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ. 93,750 అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40 వేల మందికిపైగా కార్మికులకు ఈ బోనస్ అందించనుంది.

రాష్ట్రంలో క్రమంగా తగ్గుతోన్న ఉష్ణోగ్రతలు..

హైదరాబాద్,అక్టోబర్24,(నిజం చెపుతాం) రాష్ట్రంలో వర్షాకాలం సీజన్ ముగుస్తోంది. ఇప్పటికే తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాలు తిరిగి వెళ్లిపోయాయి. ఇక చలికాలం మొదలు కానుంది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో చలికాలం మెల్లగా వస్తోంది.వర్షాలు పూర్తిగా ముగిసేలోపు కొన్ని దక్షిణ తెలంగాణ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.

భారత ఆర్థికాభివృద్ధిపై ప్రశంసలు కురిపించిన పుతిన్

- బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న భారత ప్రధాని మోదీ
- సదస్సుకు హాజరైనందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపిన పుతిన్
- భారత ఆర్థికవృద్ధిపై పుతిన్ ప్రశంసలు

రష్యా,అక్టోబర్24,(నిజం చెపుతాం) రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ఆర్థికవృద్ధిపై ప్రశంసలు కురిపించారు. అనేక బ్రిక్స్ దేశాలకు భారత్ ఓ ఉదాహరణగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ సదస్సుకు హాజరైనందుకు భారత ప్రధాని మోదీకి ధన్యవాదాలు చెప్పారు. ఆర్థిక వృద్ధిని పెంచేందుకు అవసరమైన అంశాలపై మనమందరం చర్చించుకుంటున్నామని, ఈ విషయంలో మీరు విజయవంతంగా ముందుకు తీసుకువెళు న్నారని మోదీని ఉద్దేశించి పుతిన్ అన్నారు. 7.5 శాతం వృద్ధి రేటు .. ఈ ఫలితాలపై మిమ్మల్ని అభినందిస్తున్నామని, తమ అందరికీ ఇదో ఉదాహరణగా నిలుస్తుందన్నారు. తీసుకుంటున్న చర్యలకు మోదీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)కి చెందిన ఓ ఉన్నతాధికారి వెల్లడించిన నేపథ్యంలో పుతిన్ ఈ విధంగా స్పందించారు. కాగా, ఈ ఏడాది భారత ఆర్థిక వృద్ధిరేటు 7 శాతంగా, వచ్చే ఏడాది 6.5 శాతంగా ఉండనున్నట్లు అంచనా వేస్తున్నారు.

ప్రియాంక గాంధీ ఆస్తుల వివరాలు ఇవిగో...

- వయనాడ్ లోక్ సభకు నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంక గాంధీ
- రూ.12 కోట్ల విలువైన ఆస్తులను ప్రకటించిన కాంగ్రెస్ నాయకురాలు
- రూ.4.24 కోట్ల చరాస్తులు, రూ.7.74 కోట్ల స్థిరాస్థులు వెల్లడి

వయనాడ్,అక్టోబర్24,(నిజం చెపుతాం) కేరళలోని వయనాడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంక గాంధీ తన ఆస్తులను రూ.12 కోట్లుగా ప్రకటించారు. తల్లి సోనియా గాంధీ, సోదరుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో కలిసి వచ్చిన ప్రియాంక నిన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికల అఫిడవిట్లో ఆస్తుల వివరాలను వెల్లడించారు.తనకు ఉన్న రూ.12 కోట్ల విలువైన ఆస్తిలో రూ.4.24 కోట్ల విలువ చేసే చరాస్తులు, రూ.7.74 కోట్ల విలువ చేసే స్థిరాస్తులు ఉన్నట్లుగా ప్రకటించారు. మూడు బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెట్టినట్లు తెలిపారు. తన భర్త రాబర్ట్ వాద్రా బహుమతిగా ఇచ్చిన హెూండా సీఆర్వీ కారు, రూ.1.15 కోట్ల విలువైన 4 కిలోలకు పైగా బంగారు నగలు ఉన్నట్లు పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని మెహ్రౌలీ ప్రాంతంలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి, ఫామ్ హౌస్‌లో సగం వాటా ఉన్నట్లు వెల్లడించారు. సిమ్లాలో తన పేరిట రూ.5.63 కోట్ల విలువైన ఓ నివాస భవనం ఉందన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో తన ఆదాయం రూ.46.39 లక్షలుగా ఉందని పేర్కొన్నారు. భర్త రాబర్ట్ వాద్రా నికర ఆస్తులు రూ.65.54 కోట్లుగా ప్రియాంక గాంధీ వెల్లడించారు. ఇందులో రూ.37.9 కోట్ల చరాస్తులు, రూ.27.64 కోట్ల స్థిరాస్తులు ఉన్నట్లు తెలిపారు.

తిరుమలలో విశాఖ శారదా పీఠం భవనాలకు అనుమతులు రద్దు

- గత ప్రభుత్వ హయాంలో శారదాపీఠానికి లీజుకు భూమి కేటాయింపు
- నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తున్నట్లు గుర్తించిన ప్రభుత్వం
- చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవోను ఆదేశించిన దేవాదాయ శాఖ కార్యదర్శి

విశాఖ శారదా పీఠానికి కూటమి ప్రభుత్వం వచ్చాక ఎదురుగాలి వీస్తోంది. తిరుమలలో విశాఖ శారదా పీఠం భవనాలకు ఏపీ ప్రభుత్వం తాజాగా అనుమతులు రద్దు చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల గోగర్భం డ్యామ్ ప్రాంతంలో భూమి లీజుకు ఇచ్చారు. అయితే, నిబంధనలను అతిక్రమిస్తూ శారదా పీఠం అక్కడ భవనాలు నిర్మిస్తోందని ప్రభుత్వం గుర్తించింది. ఆ మేరకు అనుమతులు రద్దు చేస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యదర్శి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆ అధికారుల పేర్లను రాసి పెట్టండి

పార్టీ నేతలకు కేటీఆర్

అక్రమ కేసులు పెట్టి వేధించే అధికారుల పేర్లను రాసి పెట్టాలన్న కేటీఆర్

- పైనుంచి వచ్చే ఒత్తిడితో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే మూల్యం చెల్లించుకోవాలన్న కేటీఆర్
- తాము అధికారంలోకి వచ్చాక మిత్తితో సహా చెల్లిస్తామని హెచ్చరిక

హైదరాబాద,అక్టోబర్24,(నిజం చెపుతాం) అక్రమ కేసులు పెట్టి వేధించే అధికారుల పేర్లను రాసి పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ నేతలకు సూచించారు. పైనుంచి వచ్చే ఒత్తిడితో అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అలాంటి అధికారులకు మిత్తి (వడ్డీ)తో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. ఆదిలాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు పోరుబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రైతుల కోసం తాము ఎంత దూరమైనా వెళతామన్నారు. అవసరమైతే జైలు కైనా వెళతామన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని మండిపడ్డారు. ఏ ఒక్క హామీని నెరవేర్చని కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ప్రజలు పోలీస్ స్టేషన్ల ముందు వరుస కడితే కాంగ్రెస్ నేతల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

కేటీఆర్‌పై నిప్పులు చెరిగిన మంత్రి సీతక్క

- అధికారం కోల్పోయాక కేటీఆర్ సంస్కారం మరిచి మాట్లాడుతున్నారని విమర్శ
- ముఖ్యమంత్రి కుర్చీని అవమానించేలా మాట్లాడవద్దని హితవు
- ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం

హైదరాబాద్,అక్టోబర్24,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికారం కోల్పోయాక ఆయన కావాలనే ప్రభుత్వంపై దూషణకు దిగుతున్నారని, కానీ అలాంటి వాటిని సహించేది లేదని హెచ్చరించారు. పదేళ్లు మంత్రిగా వెలగబెట్టిన కేటీఆర్ అధికారం కోల్పోయాక సభ్యత, సంస్కారం మరిచి మాట్లాడుతున్నారని, అలాగే మాట్లాడితే తగిన రీతిలో సమాధానం చెబుతామన్నారు. ముఖ్యమంత్రి కుర్చీని అవమానించేలా మాట్లాడవద్దన్నారు.ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని సీతక్క ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో అన్నదాతలను పట్టించుకోలేదని, కానీ ఇప్పుడు దొంగ ఏడుపు ఏడుస్తున్నారని విమర్శించారు. పంట రుణమాఫీ చేయని బీఆర్ఎస్‌ను ప్రజలు, రైతులు గత ఎన్నికల్లో ఘోరంగా ఓడించారన్నారు. అయినప్పటికీ బీఆర్ఎస్ నేతలకు బుద్ధి రావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఏకకాలంలో రుణమాఫీ చేసిందన్నారు.రైతులకు ఉచిత ఎరువులు, సన్నాలకు రూ.500 బోనస్ వంటి హామీలను ఇచ్చి అమలు చేశామన్నారు. పంట బీమా పథకం లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వడ్ల కొనుగోలుకు 7,248 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తమ ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు తాము వడ్డీ చెల్లించే పరిస్థితి వచ్చిందని సీతక్క వాపోయారు.

దీపావళి బాణసంచా విక్రయించేవారు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి: జీహెచ్ఎంసీ కమిషనర్

- రిటైల్ దుకాణాలు రూ.11 వేలు, హెూల్‌సేల్ దుకాణాలు రూ.66 వేలు చెల్లించాలన్న కమిషనర్
- ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేయవద్దన్న కమిషనర్
- కాలనీలు, బస్తీలకు దూరంగా దుకాణాలు ఏర్పాటు చేయాలన్న కమిషనర్

హైదరాబాద్,అక్టోబర్24,(నిజం చెపుతాం) దీపావళికి బాణసంచా విక్రయించే దుకాణదారులు తప్పకుండా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ నగరంలో క్రాకర్స్ దుకాణాలు పెట్టేవారు లైసెన్స్ తీసుకోవాలన్నారు. రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు, హెూల్‌సేల్ దుకాణాలకు రూ.66 వేలు లైసెన్స్ ఫీజును నిర్ణయించినట్లు తెలిపారు. ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేయవద్దని సూచించారు.దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాలన్నారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నెంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్, జీహెచ్ఎంసీ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను పాటించాలని స్పష్టం చేశారు. నిబంధనలు పాటించకుంటే తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు. బాణసంచా స్టాల్స్‌కు ఏర్పాటు చేసే విద్యుత్‌కు సంబంధించి నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరిగితే అందుకు దుకాణాల యజమానులే బాధ్యత వహించాలన్నారు. కాలనీలు, బస్తీలకు దూరంగా దుకాణాలు ఏర్పాటు చేయాలన్నారు. పెద్ద పెద్ద హాల్స్‌లో తగిన ఫైర్ సేఫ్టీతో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ఫ్రేమ్ చందర్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్24 ,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ఫ్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,మహ్మద్ గౌస్ కురేసియా,అందే యాదయ్య,కురుమిద్ద గోపాల్,గునిగంటి రాజు,బల్గూరి శివ,నీళ్ల లింగస్వామి,బల్గూరి నవీన్,సూరెపెల్లి కుచేల్,ఎర్రోళ్ల ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు

అర్హులైన వికలాంగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

వికలాంగుల సంఘం మండల కార్యదర్శి పందుల రాజు గౌడ్

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్24,(నిజం చెబుతాం):మునుగోడు నియోజకవర్గం లో అర్హులైన వికలాంగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వికలాంగుల సంఘం మండల కార్యదర్శి పందుల రాజు గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నియోజకవర్గానికి ప్రభుత్వం ప్రకటించిన 3500 ఇండ్లలో 1995 చట్టం రిజర్వేషన్లు 35 ప్రకారం దివ్యాంగులకు అర్హులైన వికలాంగులకు ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల పోరాటం సమితి తరపున ఆయన డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చి వికలాంగులకు మనోధైర్యాన్ని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

27న జరిగే సదర్ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

సదర్ సమ్మేళనం – యాదవుల ఆత్మగౌరవం

యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల యాదమల్లయ్య యాదవ్

విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 24(నిజం చెపుతాం)

ఈనెల 27న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే యాదవ సదర్ సమ్మేళనానికి యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి పెద్ద ఎత్తున యాదవ సోదరులు తరలి రావాలని యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల యాద మల్లయ్య యాదవ్,యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ లు పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి పట్టణంలోని ఎస్.వి హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యాదవ సంఘం ఆధ్వర్యంలో "సదర్ ఉత్సవాల పోస్టర్" ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవ నాయకులు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం యాదవ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే సదర్ సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్,బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్,మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ హాజరవుతారని వారు తెలిపారు.ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే సదర్ సమ్మేళనం అంజన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.యాదవ సంస్కృతిలో భాగంగా నిర్వహించే ఈ సదర్ సమ్మేళనం యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీక అని వారన్నారు.సదర్ సమ్మేళనం గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీపీ తోట కూర వెంకటేష్ యాదవ్,యాదవ సంఘం రాష్ట్ర నాయకులు శెట్టి బాలయ్య యాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు వడిచెర్ల కృష్ణ యాదవ్,రాసాల దత్తు యాదవ్, మంద జంగయ్య యాదవ్,మదనబోయిన నరేష్,కృష్ణ యాదవ్,యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పాక జహంగీర్ యాదవ్, జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారు కొడారి వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ చేయడం కృష్ణ మాదిగ కు ఇష్టం లేదు..డా పిడమర్తి రవి

మునుగోడు అక్టోబర్ 24 (నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని నేడు మునుగోడు నియోజకవర్గంలో మాదిగల అసెంబ్లీ నియోజకవర్గాల సమ్మేళనం జరిగింది మాదిగ జేఏసీ నియోజకవర్గ ఇన్చార్జి మేడి చంద్రస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పిడమర్తి రవి మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణ చేయడం మందకృష్ణ కు ఇష్ట లేదు ఎందుకంటే మందకృష్ణ మాదిగ వర్గీకరణ బిజెపితో సాధించుకొని రాజకీయాల లబ్ది పొందాలని చూస్తున్నట్టుగా అనిపిస్తుంది. 1994లో ప్రారంభమైనటువంటి ఏబిసిడి ఉద్యమం ఇప్పటికి ఇప్పుడు ఉన్నటువంటి మాదిగ జనాభా కు చాలా తేడా ఉందని అందుకే మాదిగ చేసి తెలంగాణ రాష్ట్రంలో 12% రిజర్వేషన్ డిమాండ్ చేస్తుందని పిడమర్తి రవి తెలిపారు దేశవ్యాప్తంగా వర్గీకరణ పైన కృష్ణ మాదిగ ఎందుకు బిజెపి పైన మాట్లాడటం లేదో అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నా ఎంతసేపటికి ఉద్యమాలు బిజెపిని బలోపేతం చేయడానికి ఉండే తప్పించి నిజానికి వర్గీకరణ దేశవ్యాప్తంగా అమలు జరపాలని ఇప్పటికైనా కృష్ణ మాదిగ మాదిగ జాతి ప్రజల కోసం ఆంధ్రలో ఏబిసిడి కోసం దేశవ్యాప్తంగా వర్గీకరణ కోసం బిజెపి పైన ఒత్తిడి చేయాలని డిమాండ్ చేస్తా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ జిల్లాల వర్గీకరణ చేయడం కోసం మాదిగ జేఏసీ విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందని కచ్చితంగా వర్గీకరణ సాధిస్తుందని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు కూరుపాటి సుదర్శన్ ఇరిగి గురునాథం. మాదిగ జేఏసీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నక్క మహేష్, జోగు గణేష్, దేవరకొండ నరేష్, జంగయ్య, అందుగుల కృష్ణ, దావల గణేష్, ఎర్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు...

మిర్యాలగూడ లో ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్య మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి - రూ. లక్ష ఆర్థిక సహాయం

మిర్యాలగూడ అక్టోబర్ 24 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామం సమీపంలో 17వ తేదీన అవంతిపురం గ్రామానికి చెందిన ప్రెస్ ఫోటోగ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య (40) బైక్ పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే హైదరాబాద్కు చికిత్స నిమిత్తం తరలించినప్పటికీ, బుధవారం ఉదయం చికిత్స పొందుతూ ఆయన మరణించారు. వృత్తిపరంగా ఫోటోగ్రాఫర్ గా సేవలు అందిస్తున్న నాగయ్య ప్రెస్ ఫోటోగ్రాఫర్ గానూ విశేషంగా సేవలందించారు. ఆయన అకాల మరణం పలువురిని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.నాగయ్య మృతదేహానికి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) తమ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.ఈ ఘటనలో మీడియా సంఘాలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు నాగయ్య సేవలను స్మరించారు.

మిర్యాలగూడ వాసి అవిరెండ్ల సందీప్ కుమార్ కు సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారం ఎన్నిక

హెూప్ స్వచ్ఛంద సేవా సమితి సింధు ఆర్ట్స్ అకాడమీ ప్రకటన

మిర్యాలగూడ అక్టోబర్ 24 (నిజం న్యూస్)

మిర్యాలగూడ, సూర్యాపేట: మిర్యాలగూడ కు చెందిన సామాజిక సేవకుడు, పర్యావరణ ప్రేమికుడు అవిరెండ్ల సందీప్ కుమార్ ను సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పురస్కారం కోసం ఎన్నిక చేసినట్లు హెూప్ స్వచ్ఛంద సేవా సమితి సింధు ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు దైద.వెంకన్న గారు ప్రకటించారు. సందీప్ తన సేవా కార్యక్రమాలతో మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు.పేదలకు అన్నదానాలు, దుప్పట్ల పంపిణీ చేయడం, పర్యావరణ పరిరక్షణకు లక్ష విత్తనాలు చల్లి మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలు జరిపి, ప్రస్తుతం 75 వేల విత్తనాలు సేకరణకు కొనసాగిస్తున్నారని వెల్లడించారు. ఈ కృషి ఫలితంగా అతనికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది.ఈ సందర్భంగా అవిరెండ్ల సందీప్ మాట్లాడుతూ, "ఈ పురస్కారం నాకు నా మిత్రుల సహకారంతో సాధ్యమైంది. అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డును హెూప్ స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపకుడు దైద.వెంకన్న గారికి అంకితం చేస్తున్నాను," అని అన్నారు.

ఈ అవార్డు ప్రదాన కార్యక్రమం హైదరాబాద్ చిక్కడ్ పల్లి త్యాగరాజ గాన సభ లో ఘనంగా జరుగనుంది. ఈ కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రెడ్డి మరియు పలువురు ప్రముఖ నాయకులు హాజరు కానున్నారు.

మిర్యాలగూడ మండల అవంతిపురం గ్రామంలో ప్రెస్ ఫోటోగ్రాఫర్ నాగయ్యకు మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి సంతాపం

మిర్యాలగూడ అక్టోబర్ 24 (నిజం న్యూస్)

మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ మరియు ప్రెస్ ఫోటోగ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య (42) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై హైదరాబాద్ నీమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నిన్న మృతి చెందారు. ఆయన అకాల మరణం గ్రామ ప్రజలను, ప్రెస్ వర్గాలను తీవ్ర విచారంలో ముంచింది. ఈ విషాద వార్త తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి ఈరోజు వారి నివాసానికి వెళ్లి నాగయ్య పార్థివదేహానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులకు పరామర్శవిజయసింహారెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ధైర్యం చెప్పారు. ఫోటోగ్రాఫర్ గా, ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా గ్రామంలో, బహిరంగ కార్యక్రమాలలో విశేష సేవలందించిన నాగయ్యకు పూసిన సేవల నేపథ్యంలో, ఆయన కుటుంబానికి అన్నివిధాలా సహాయం చేయడానికే తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ సర్పంచ్ చిమట పద్మ మదార్, బిఆర్ఎస్ నాయకులు చెలిమెల పద్మయ్య, నల్లమేకల వెంకులు, లింగంపల్లి రాము, చల్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొని, తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.నాగయ్య మరణం ప్రెస్ వర్గాలను కూడా శోకంలో ముంచింది. ఒక ఫోటోగ్రాఫర్ గా మాత్రమే కాకుండా, ప్రెస్ ఫోటోగ్రాఫర్ గా ఆయన చేసిన కృషి అపారమైనది. గ్రామస్తులు, మీడియా వర్గాలు అతని సేవలను గుర్తు చేసుకుంటూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

తిరుపతిలోని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి...

మునుగోడు అక్టోబర్ 24 (నిజం న్యూస్): గత మూడు నెలల క్రితం నల్లగొండ డిసిసిబి చైర్మన్గా ఎన్నికైన మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన కుంభం శ్రీనివాస్ రెడ్డి గురువారం తిరుపతిలోని వెంకటేశ్వర దేవాలయం వెళ్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేకగా పూజలు నిర్వహించి స్వామివారిని దర్శనం చేసుకున్నాడు. ఆయనతోపాటు కుటుంబ సభ్యులకు కూడా దర్శనంలో పాల్గొన్నారు...

నల్లగంతుల ఎల్లయ్య విద్యుత్ షాక్ తో మరణం.. రుద్రారం గ్రామంలో విషాదం

మిర్యాలగూడ అక్టోబర్ 24(నిజం న్యూస్).

నల్లగంతుల ఎల్లయ్య (వయసు 40), తండ్రి సోమయ్య, వృత్తి కూలీ, కులం చాకలి, రుద్రారం గ్రామానికి చెందిన వ్యక్తి, ఈ రోజు ఉదయం 11 గంటల సమయంలో గ్రామానికి చెందిన రత్నమాల పొలంలో కౌలుకు పని చేస్తూ విద్యుత్ మోటర్ ఆన్ చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఎల్లయ్యను వెంటనే మిర్యాలగూడలోని జ్యోతి హాస్పిటల్ కు తరలించగా, డాక్టర్లు ఆయనను పరిశీలించి మరణించినట్లు ప్రకటించారు.తరువాత మృతదేహాన్ని మిర్యాలగూడ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. ఈ ఘటనపై మృతుని భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయడం జరిగిందని, దర్యాప్తు ప్రారంభమైందని పోలీసులు తెలియజేశారు.మృతుని కుటుంబంలో భార్య రేణుకతో పాటు ఇద్దరు కుమార్తెలు స్వప్న (వివాహం అయినది) మరియు స్వాతి (15 ఏళ్లు) ఉన్నారు. ఈ దుర్ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

బీసీ ఐఎఎస్ అధికారి అమోయ్ కుమార్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉంది..లింగంగౌడ్

మిర్యాలగూడ అక్టోబర్ 24 (నిజం న్యూస్)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఐఏఎస్,ఐపిఎస్ అధికారులపైనే నిరాధారమైన ఆరోపణలు చేస్తు టార్గెట్ చేస్తూన్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఆ పార్టీ,ఈ పార్టీ అనే తేడా లేకుండా బీసీలనే వేధింపులకు గురి చేస్తున్నాయని,ఈడీ పేరుతో బలహీన వర్గాలకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్ పై నిరాధారమైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.నీతి,నిజాయితి, నిబద్ధత గల సీనియర్ అధికారిపై ఆరోపణలకు గురిచేస్తూ ఈవిధంగా వేదిస్తు వారి యొక్క మనో దైర్యాన్ని దెబ్బ తీయడం భావ్యం కాదని అన్నారు.అంతేగాకుండా ఐఏస్,ఐపిఎస్ అధికారుల పోస్టింగుల విశయంలో కూడా కుల వివక్ష కొనసాగుతుందనీ వెనుకబడిన వర్గాల ఐఏఎస్,ఐపిఎస్ పోస్టింగ్ ల కేటాయింపుల్లో ప్రాధాన్యత లేని,లూప్ లైన్ పోస్ట్ ల్లో ఉంచుతున్నారు. కేవలం రెండు,మూడు కులాలకే ప్రాధాన్యతనిస్తూ మిగితా కులాలను చిన్న చూపు చూడడం సరికాదన్నారు. సామాజిక న్యాయం పాటించి బీసీలకు ప్రాధాన్యత గల పోస్టులు కేటాయించాలని లింగంగౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఏం.డి ఫారూఖ్, శేఖర్, సైదులు, రవి తదతరులు పాల్గొన్నారు.

యోగతో సంపూర్ణ ఆరోగ్యం: ప్రధాన గురూజీ చిదళ్ళ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అక్టోబర్ 24 (నిజం న్యూస్).

అందరూ నిత్యం యోగ,ఆసనాలు చేయడం ద్వారా ఒత్తడులకు దూరమై సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యోగ ప్రధాన గురూజీ చిదళ్ల వెంకటేశ్వర్లు కోరారు. గురువారం స్థానిక మేరెడ్డి రామచంద్ర రెడ్డి గ్రంథాలయంలో యోగ గురూజీ ఐన ఆయన 60వ జన్మదిన వేడుకల్లో పాల్గొని అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుత ఒత్తడి కాలంలో రెండు గంటలు యోగకు కేటాయిస్తే అయస్సు పెంచుకోవచ్చని, ఆనందాన్ని పొందవచ్చని సూచించారు. వయస్సుతో సంబంధం లేకుండా అందరూ యోగా చేసి ఆరోగ్యాన్ని పొందాలని కోరారు.కార్యక్రమంలో యోగ గురువులు సైదయ్య,పంతులు నాయక్,కోలా సైదులు,వెంకన్న, నాగభూషణం, పయిడిమర్రి సురేష్,నాగేశ్వర్రావు,శ్రీనివాస్ రెడ్డి,అంజి రెడ్డి, మక్క,భీంలా,మాలోత్ దశరథ్ నాయక్,కోటయ్య,పరమేష్, సుదర్శన్ రెడ్డి, భాష్యా నాయక్,ప్రసాద్ ,శ్రీనివాస్,మహేష్,లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

బిసి జెఏసి ఛైర్మెన్ గా ఎన్నికైన పెండెం ధనుంజయ్ నేత

సంస్థాన్ నారాయణ పురం, అక్టోబరు 24, (నిజంచెపుతాం) :బిసి సంక్షేమ సంఘం కార్యాలయం భవనంలో జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా బిసి జేఏసీ చైర్మన్ గా పెండెం ధనంజయ నేత,ని నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ధనంజయ్ లాంటి బలమైన వ్యక్తులు బిసి ఉద్యమంలో ముందుండడం చాలా సంతోషకరమని,ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ యువకులు బిసి ఉద్యమంలో పాల్గొని బహుజన రాజ్యాధికారం సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం,నాయకులు జెల్లా నరేందర్,నీల వెంకటేశం,నందగోపాల్,ఉదయ్,వనమాల రమేష్,చాపల యాదయ్య,సయ్యద్,గంజి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

మదర్ డైరీ పాల సేకరణ ధర తగ్గించొద్దు

నష్టాల పేరిట తగ్గిస్తున్న కాంగ్రెస్ సర్కార్..సంధిలా భాస్కర్ గౌడ్

రాజాపేట,అక్టోబర్ 24(నిజంచెపుతాం)

మదర్ డైరీ పాల సేకరణ ధర తగ్గించే ప్రతిపాదనను విరమించుకోవాలని.పాడి రైతుల శ్రేయస్సు కోసం పాటుపడాలని రైతుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం మానుకోవాలని, రాజాపేట పాల సంఘం చైర్మన్ సంధిలా భాస్కర్ గౌడ్ ఉన్నారు.గురువారం హయత్ నగర్ డైరీ ప్రధాన కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలో వివిధ గ్రామాల పాల సంఘం చైర్మన్ తో కలసి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి,పాల ధరను తగ్గించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు. అలాగే పాడి రైతులకు ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించే విధంగా చూడాలని కోరారు. దీనిపై మదర్ డైరీ చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ లు పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఒగ్గు బిక్షపతి,సతీష్ రెడ్డి,రంగయ్య,ఏమ్మా వెంకటేష్, రామిడి బాబు రెడ్డి,బీదరబోయిన రవి,నాగరాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

మిర్యాలగూడలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సభ

మిర్యాలగూడ, అక్టోబర్ 24 (నిజం న్యూస్)

నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంసీపీఐ(యూ) మాజీ శాసనసభ్యులు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ గారి 16వ వర్ధంతి సభ ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దిరావత్ మోహన్ నాయక్ తదితరులు ప్రసంగిస్తూ, కామ్రేడ్ ఓంకార్ గారు నైతికత, నిజాయితీ, విలువలకు నిలువెత్తు రూపమని కొనియాడారు.పాలకుల విధానాలు పేద మధ్య తరగతి ప్రజలను అన్యాయం చేస్తున్నాయని, వాటికి వ్యతిరేకంగా ఎంసీపీఐ(యూ) కార్యకర్తలు ఓంకార్ ఆశయ సాధన కొరకు నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. నేటి రాజకీయాల్లో, సీట్లు లేదా అధికారం లక్ష్యంగా కాకుండా, ప్రజా సమస్యలపై పోరాటమే పరిష్కార మార్గమని వక్తలు స్పష్టంచేశారు.సెమినార్‌కు హాజరు కావాల్సిందిగా నవంబర్ 7న హైదరాబాద్‌లో జరిగే ఎంసీపీఐ(యూ) ఆర్ఎంపీఐ జాతీయ కమిటీల ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సమావేశానికి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) జిల్లా నాయకులు జ్యోతి, భరత్, కిరణ్, చంద్రకళ, ఆశీర్వాదం, వీరయ్య, ఉప్పలమ్మ, మల్లేష్, రవి, హరీష్, ప్రశాంత్, మురళి, సైదమ్మ, కరుణ, సందీప్, అనసూర్య, సాలమ్మ, శీను తదితరులు పాల్గొన్నారు.

అర్ధ శతాబ్ది ఉత్సవ సభకు తరలిన ఆలేరు పీ.డీ.ఎస్.యు పీవైఎల్ నాయకులు

ఆలేరు అక్టోబర్ 24 (నిజం చెపుతాం)

పీ.డీ.ఎస్.యు అర్ధ శతాబ్దోత్సవ సభలు గత నెల రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు చరిత్ర,ప్రాముఖ్యత,పీ.డీ.ఎస్.యును ఏర్పాటు చేసిన కామ్రేడ్ జార్జి రెడ్డి,జంపాల చంద్రశేఖర ప్రసాద్ తదితర ప్రగతిశీల విప్లవ విద్యార్థి సంఘం నాయకులు చేసిన విద్యార్థి పోరాటాలు,వారి త్యాగాలు కేంద్రం,రాష్ట్రంలో పాలకులు అనుసరిస్తున్న విద్యార్థి,ప్రజా,యువజన విధానాలు,బడా కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేసే విద్రోహ పూరిత విధానాలను వాటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ను విద్యార్థులకు వివరించి చైతన్యపరచడం జరిగింది.ప్రస్తుతం అసమానతలతో కూడుకున్న ప్రస్తుత సమాజాన్ని సమానత్వ సమాజంగా నిర్మాణం చేయడానికి,అంతిమంగా నూతన ప్రజాస్వామిక విప్లవం ను విజయవంతం చేయడం కోసం పీ.డి.ఎస్.యు నిరంతరం పోరాడుతుందని,అందులో భాగంగానే 2024 అక్టోబర్ 24 న పీ.డి.ఎస్.యు అర్ధ శతాబ్ది ఉత్సవ సభను హైదారాబాద్ ఉస్మానియా లాగూర్ ఆడిటోరియం లో నిర్వహిస్తున్నందున సభ విజయవంతం చేయడానికి ఆలేరు నుండి పూర్వ,ప్రస్తుత విద్యార్థులు హైదారాబాద్ కు కదిలివెళ్ళారనీ పూర్వ విద్యార్థి నాయకులు బేజాడి కుమార్,గడ్డం నాగరాజు,జిల్లా నాయకులు ఆర్.ఉదయ్,మామిడాల ప్రవీణ్ లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్,సహదేవ్,సిద్దేశ్వర్,శ్రీకాంత్,ఇ.శ్రీను,కుమారస్వామి,ఎం.మహేష్,మధు,వెంకటేష్, ఆకుల కృష్ణ,మోతిలాల్,నేరేడు స్వామి,నాగరాజు,తమ్మడి అంజయ్య ,బాల్ రాజు,మురలి,మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి ప్రజల తీర్పు మరచిన గాదరి కిషోర్ వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలి. .పోలగాని వెంకటేష్ గౌడ్ హెచ్చరిక

మిర్యాలగూడ అక్టోబర్ 24 (నిజం న్యూస్)

నల్లగొండ జిల్లా: మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపియన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు. తుంగతుర్తి ప్రజలు 50 వేల ఓట్లతో గాదరి కిషోర్‌ను ఓడించినా అతనికి ఇంకా సిగ్గు రాలేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తోన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి నాయకులపై ఇలాంటి విమర్శలు మరోసారి చేస్తే, తుంగతుర్తిలో తిరగనివ్వ బోమని స్పష్టం చేశారు.వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, "కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాను పలు అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు తీసుకెళ్తున్నారు. అతని కృషి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అసహ్యంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి ప్రజల మనోభావాలను గౌరవిస్తుందని" అన్నారు.

ప్రతీ రైతుకు పరిహారం చెల్లిస్తాము.. ఎమ్మెల్యే-బి ఎల్ ఆర్

వేములపల్లి అక్టోబర్ 24 (నిజం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లో అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన పంట పొలాలని అధికారులతో కలసి సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి –బి ఎల్ ఆర్ రైతులతో కలసి నష్టపోయిన పంటలను పరిశీలించారు... జిల్లా కలెక్టర్ గారికి వీడియో కాల్ ద్వారా జరిగిన పంట నష్టాన్ని చూపించి నష్టపోయిన ప్రతీ రైతులు న్యాయం జరిగే విధంగా వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు... అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడకండి నష్టం జరిగిన ప్రతీ రైతుకి మేము అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటాము .... రైతులు కష్టాల్లో ఉన్నారు అంటే ఎక్కడిదాకా నైనా వెళ్ళడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని రైతులకు ధైర్యం ఇచ్చారు... అలాగే నష్టపోయిన ప్రతీ ఒక్క రైతు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేయాలని వారితో పాటు వచ్చిన అధికారులకు సూచించారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిన ప్రజాపాలన ప్రభుత్వం ఎస్ఎఫ్ఐ

ఫీజులో విధులు చేయకుండా చదువులు సాగేదేలా

విడుదల కానీ స్కాలర్షిప్, అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు,

రాష్ట్రంలో స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి,

విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి

రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి అసెంబ్లీలో తీర్మానం చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష లావుడ్య రాజు

కార్యదర్శులు చింతల శివ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 24(నిజం చెపుతాం)

భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న భువనగిరి స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతోటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుండి క్యాంప్ కార్యాలయం వైపుకు ర్యాలీ నిర్వహించి, క్యాంపు కార్యాలయం ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులకు విద్యార్థి సంఘ నాయకుల, మధ్య తోపులాట జరిగింది. కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య సంక్షోభంలో ఉన్నది, ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులు రోడ్లపాలైనారు,గత 10 పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు చదువులపై చిన్న చూపుచూపింది, ఇప్పటి వరకు 8300 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి,నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పుకొని మేము అధికారంలో వస్తే వెంటనే స్కాలర్షిప్ ఫీజులు విడుదల చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది కానీ ప్రభుత్వ అధికారంలో వచ్చి 9 నెలలు గాడుస్తున్న ఊసు ఎత్తలేదు విడుదల చేయడంలో కాలయాపన చేస్తున్నది,ప్రభుత్వం ప్రకటనని ఆచరణలో ఎక్కడ చూపలేదు,గత మూడు నాలుగు రోజులు పట్టిందా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బందు చేసుకొని నిరసన తెలియజేయడం జరిగింది,ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తామన్నారు కానీ ప్రకటనలకే పరిమితం అవుతుంది ఆచరణ కూడా ఇక్కడ చూపే పరిస్థితి లేదు,ఉప ఎన్నికలకు రాత్రికి రాత్రి వేలకోట్ల విడుదల చేసే ప్రభుత్వం,విద్యార్థులకు రావాల్సిన బకాయిలు విడుదల చేస్తలేవు, పక్కనే ఉన్న యాదగిరిగుట్టకు వేల కోట్లు కేటాయిస్తున్నారు, గుల్లకున్న శ్రద్ధ బడ్లకు లేక పాయే,రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను చెప్పుకుందామంటే విద్యాశాఖ మంత్రి ఉండడు,రాష్ట్రంలో మద్యశాఖ మంత్రి ఉంటారు కానీ విద్య శాఖ మంత్రి ఉండరు,వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, స్కాలర్షిప్ల కోసం ప్రైవేట్ కాలేజీలో సర్టిఫికెట్లు రోజుల తరబడి వెళ్తున్నారు,స్కాలర్షిప్ రాక చదువులు మధ్యలో ఆపేస్తున్నారు సర్టిఫికెట్ల కోసం రోజులు తిరిగిన ఇచ్చే పరిస్థితి లేదు స్కాలర్షిప్ విడుదల కాక జిల్లాలో అనేక ప్రైవేట్ పాఠశాల కళాశాలలో మూతపడే పరిస్థితులు ఉన్నాయి ప్రైవేట్ టీచర్లు రోడ్ల భారీ పెడుతున్నారు, అదేవిధంగా రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది ఆలోచనలు వెంటనే మానుకొని రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పూనుకున్నది, నిర్ణయం వెనక్కు తీసుకోవాలని, విద్యార్థులకు నష్టం చేకూర్చే ఉన్నది కావున రాష్ట్రంలో వెంటనే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని,అసెంబ్లీ సమావేశాలు పెట్టి అసెంబ్లీలో నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తున్నామని తీర్మానం చేయాలని,విద్యార్థుల చిలకాల కోరిక అయినటువంటి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని పాలకులు మారుతున్న గాని కళాశాల ఏర్పాటుకు తీసుకోవడం లేదు,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయకపోతే రానున్న రోజుల్లో జిల్లాల్లో మంత్రులను ఎమ్మెల్యేలను తిరగకుండా విద్యార్థుల సమీకరించి పెద్ద ఎత్తున అడ్డుకుంటామని డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, వేముల నాగరాజు, సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్,జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ , జగన్,ఉదయ్,ఉదయ్, భవాని శంకర్, నరేందర్,మహేష్,నతీష్,వెంకటేష్,చింటూ, శివ,అనుష్,కీర్తన,మమత,విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాలలో సెమినార్...

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 24(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం బంజారాహిల్స్ లోని శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా 21-10-2024 నుండి 27-10-2024 వరకు వారోత్సవాలు ఉన్నాయని మొబైల్ వాడకం అనే టాపిక్ పైన వ్యాసరచన పోటీలు ఉన్నాయని నిర్వాహకులు భువనగిరి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె సురేష్ కుమార్ మాట్లాడుతూ...ఇంటర్ విద్యార్థులు మొబైల్ వాడకం అవసరానికి మించి వాడుతున్నారని అలా వాడకూడదని, వాటి వల్ల వచ్చే లాభాలను మరియు నష్టాలను వివరంగా తెలియజేశారు. భువనగిరి పట్టణ టౌన్ ఎస్ఐ బి.కుమారస్వామి మాట్లాడుతూ...సైబర్ క్రైమ్ నేరాలు జరిగినప్పుడు వెంటనే 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థులు సమయపాలన పాటించి తల్లిదండ్రులకు కళాశాలకు సహకరించాలని కోరారు. సామాజిక కార్యకర్త, గ్రూపు విద్యాసంస్థల అడ్వైజర్ బాలేశ్వర్ మాట్లాడుతూ...మొబైల్ వాడకం ఆరోగ్యానికి మంచిదికాదు అని నేను స్మార్ట్ ఫోన్ వినియోగించనని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.మొబైల్ వాడకం అవసరానికి మించి వాడుతున్నారని ఏ విషయం నైనా సరళంగా ముగించాలని, సుధీర్గంగా మాట్లాడితే ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ఈ సందర్భంగా శ్రీ వాగ్దేవి కార్పొరేట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి అధ్యాపకులు యాకూబ్, రామకృష్ణ,వీరయ్య, శ్రీకాంత్,మల్లేష్, మోయిన్,శ్యాం కుమార్, నాగ మల్లేష్,అశోక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 11వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

యాదగిరిగుట్ట:అక్టోబర్ 24(నిజం చెపుతాం)

యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని 11వ వార్డ్ కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ప్రియ శిష్యుడిని ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.తన స్నేహితులు జర్నలిస్ట్ భువనగిరి శ్రీనివాస్ బరిగే శ్రీనివాస్,ఆరుట్ల కిషోర్, బందారపు మల్లేష్, డాక్టర్ నర్సింహా,పాండరి రాజు,కాశీ అజయ్, కొన్నే వెంకటేష్,మిర్యాల దుర్గా ప్రసాద్,సుడుగు శ్రీనివాస్ రెడ్డి,నీల పోశెట్టి,నరేందర్ పట్టణ నాయకులు ప్రజల సమక్షంలో జన్మ దిన వేడుకలు నిర్వహించారు. పట్టణంలో పలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ...నన్ను దీవించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ...యాదగిరిగుట్ట పట్టణంలో ఎవరికి ఆపద వచ్చిన నేను ముందుంటాను నన్ను నా వార్డు ప్రజలు నాపై నమ్మకం పెట్టుకుని నన్ను ఆశీర్వదించి నన్ను కౌన్సిలర్ గా గెలిపించారు. వాళ్ల నమ్మకానీ ఎన్నటికీ వమ్ము చేయను నేను ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటాను గతంలో ఎన్నో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేశాను పట్టణ ప్రజలు ఆపద వస్తే రాత్రి పగలు తేడా లేకుండా నా వంతు సహాయం చేస్తానన్నారు. ఇక ముందు ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు..

రామకృష్ణాపురంలో బిజెపి సభ్యత్వ నమోదు

మునుగోడు అక్టోబర్ 24 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని రామకృష్ణాపురంలో బిజెపి మండల అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జి కంభంపాటి నరసింహ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అక్కనపల్లి సతీష్, బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఓడిగా స్వామి, ఓ బి సి మండల ప్రధాన కార్యదర్శి నెల్లికంటే రమేష్, బూత్ అధ్యక్షులు వేముల శ్రీరంగం, వనం విజయ్, మండల నాయకులు పెరమండ్ల శ్రీరామ్ అంజయ్య, ప్రభాకర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు...

అక్రమ మోటేషన్ ను రద్దు చేయాలని ధర్నా

సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి

యాదగిరిగుట్ట,అక్టోబర్24(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరి పల్లి రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 152 లో4 ఎకరాల 20 గుంటల భూమిని దండు విజయలక్ష్మి1999 లో వేముల రామకృష్ణ వేముల,ప్రకాష్ బాబునుండి భూమి కొనుగోలు చేసి తన వ్యక్తిగత అవసరాల కోసం 2008 నుండి వివిధ వ్యక్తులకు భూమి మొత్తం విక్రయించారు. అయినా అధికారుల నిర్లక్ష్యం కారణంగా 152 సర్వే నెంబర్ లో దండు విజయలక్ష్మి పేరుతో కొంత భూమి ధరణి రికార్డులో ఉండడంతో. ఓ మాజీ ప్రజా ప్రతినిధి ఆ భూమిపై కన్నేశాడు. తన పలుకుబడి ఉపయోగించుకొని ప్రస్తుత అధికార పార్టీ నాయకులతో రెవిన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చి, భూమికి సంబంధించిన పాస్ పుస్తకాలు ఇప్పించడం కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న యాదగిరి పల్లి వాసులు సంబంధిత పత్రాలతో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని గురువారం యాదగిరిగుట్ట తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటమరాజు. కౌన్సిలర్ సీసా కృష్ణ, బూడిద సురేందర్, నాయకులు శికా శ్రీనివాస్,ర్యాకల రాజు,పాపట్ల నరహరి యాదగిరి పల్లి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్ర ఎం.బీ.సీ.చైర్మన్ జె.జైపాల్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మందుల రవి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 24(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాస్ ఎంబీసీ కులాలకు రాజకీయాల్లో పోటీ చేసే ప్రాధాన్యతను కల్పించాలని ఎన్నికలలో పోటీ చేసేందుకు ధరావత్ లేకుండా అవకాశం కల్పించాలని బుధవారం ఎంబీసీ చైర్మన్ జరిపెట్టి జయపాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంబీసీ రాష్ట్ర నాయకులు మందుల రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 శాతం ఉన్న అత్యంత వెనుకబడిన కులాలు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించాలని,ప్రభుత్వ కార్పొరేషన్ మరియు జిల్లా స్థాయిలో చైర్మన్ ల నామినేటెడ్ పదవులలో అవకాశాన్ని కల్పించాలని కోరినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంబీసీ కులాలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని రాజకీయాల్లో అవకాశాలు కల్పించి వెనుకబడిన కులాలకు అభివృద్ధి సంక్షేమ కోసం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా చైర్మన్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

దాతృత్వం చాటుకుంటున్న చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సభ్యులు

చౌటుప్పల్,అక్టోబర్ 24(నిజం చెపుతాం):సేవే లక్ష్యంగా పనిచేస్తున్న చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సభ్యులు మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని గల లింగారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఊదరి ఊశయ్య-యాదమ్మ దంపతుల కుమార్తె ఊదరి రమణ గత కొంతకాలంగా కండరాల క్షీణిత వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ప్రకాష్ గుప్త ఆధ్వర్యంలో సుమారు రూ:12000/- వేల విలువైన నిత్యవసర సరుకులను జోనల్ చైర్మన్ నాంపల్లి రమేష్ గుప్త చేతుల మీదుగా రమణ కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. పేదరికంతో అంతుచిక్కని వ్యాధితో బాధపడుతున్న వారితోపాటు,పేద విద్యార్థులకు సైతం లయన్స్ క్లబ్ అండగా ఉంటుందని లయన్స్ క్లబ్ సభ్యులు పేర్కొన్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయి కిశోర్ కు లేదు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్

తుంగతుర్తి అక్టోబర్ 24 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర సాధనలో పదవులు త్యాగాలు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే కిశోర్ కు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోవర్ధన్ అన్నారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన నేత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనియెడల నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో అక్రమ సంపాదన కోసం కోట్ల రూపాయలు ఇసుక దందా, భూముల కోసం రైతులను పొట్టన పెట్టుకున్న ఘనత నీదేనని విమర్శించారు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు,ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టగడుపుల అనుఖ్ ,కలకోట్ల మల్లేష్, కటకం వెంకటేశ్వర్లు,బొంకూరి నాగయ్య, జనార్ధన్, మాచర్ల అనిల్, మధు, సుమన్,రమేష్ ,శ్రీను,జటంగి లింగయ్య, అవిలయ్య, భూక్య మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పహాడ్ ఎస్ ఐ పెరిక రవీందర్ వి ఆర్ కు అటాచ్

పెన్ పహాడ్ అక్టోబర్ 24 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ ఎస్ ఐ పెరిక రవీందర్ బుధవారం విఆర్ కు అటాచ్ అయ్యారు. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించడంలో విఫలమయ్యారని ఎస్ ఐ ను వి ఆర్ లో పెడుతూ ఐజిపి సత్యనారాయణ ఈనెల ఐదున ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఇప్పటివరకు ఇన్చార్జిగా కొనసాగిన ఎస్సై పెరిక రవీందర్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు దీంతో హెడ్ కానిస్టేబుల్ యాదగిరి కి స్టేషన్ ఇన్చార్జి బాధ్యతలను అప్పగిస్తూ పోలీసు ఉన్నంత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు...

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి

పెన్ పహాడ్ అక్టోబర్ 24 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండలంలోని వివిధ గ్రామాల సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల ను లబ్ధిదారులకు సూర్యపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పెన్ పహాడ్ మండలం తో పాటు నియోజికవర్గం వ్యాప్తంగా 30 మంది లబ్ధిదారులకు సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం , పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి , మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, మాచారం ఎంపీటీసీ నాగు నాయక్ , గూడెపుకుంట మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, మాజీ ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, మండల పార్టీ అధ్యక్షులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నమక్ ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు చేసే వరకు పోరాడుదాం

సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ అక్రమ అరెస్టును ఖండించండి

- సిపిఐ (మాల్)మాస్ లైన్

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 24 నిజం చెపుతాం న్యూస్

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సూర్యాపేట పర్యటనకు వస్తున్న సందర్భంగా ముందు జాగ్రత్తల పేరుతో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ ను పోలీసులు తెల్లవారుజామున నాలుగు గంటలకే అక్రమంగా అరెస్టు చేసి సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉంచడాన్ని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారుముందస్తు పేరుతో ప్రజల, ప్రజాస్వామిక వాదుల గొంతులు నొక్కడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. పోలీసులు, ప్రభుత్వం ఏమి ఆశించి ఈ విధమైనటువంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మోతే మండలం రావిపాడు గ్రామంలో ప్రజల ఆరోగ్యానికిహాని కలిగించి, పర్యావరణానికి తీవ్ర నష్టం చేసి, వేలాది ఎకరాల భూములను పడావు భూములుగా మార్చే ఇథనాలు ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుంటే,ఆ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని గవర్నర్ వినతి పత్రం ఇవ్వాలని అనుకోగా పోలీసులు ముందస్తు జాగ్రత్త పేరుతో మా పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ను అక్రమంగా అరెస్టు చేశారని, పోలీసుల చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా ఉద్యమాలను, ప్రజాస్వామిక పోరాటాలను ఆపలేమని ప్రభుత్వాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఎఐపికెఎంఎస్ రాష్ట్ర నాయకులు నాగయ్య, పార్టీ డివిజన్ నాయకులు పిడమర్తి లింగయ్య, పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, సహయ కార్యదర్శి సంతోషి మాతా,కోశాధికారి జయమ్మ, మోహన్,పద్మ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి మద్దతుదర, బోనస్ ఇప్పించాలి.

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..

పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేసిన జగదీష్ రెడ్డి..

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 24 నిజం చెబుతా న్యూస్

పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మాజీమంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇట్టి సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని గవర్నర్ ఆయన కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని.. వరదల్లో పత్తి రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని.. ఎక్కడ కూడా వారికి ఒక రూపాయి సాయం చేసినట్లు గానీ.. వారి నష్టాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణ రైతాంగానికి 8257 మద్దతు ధరను ఇప్పించాలని కోరారు. అలాగే తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 475 రూపాయలు బోనస్ ను కూడా ఇప్పించాలన్నారు. వరుసగా అకాల వర్షాలతో పత్తి తడిసిపోయి దెబ్బతిన్నదని.. రావలసిన దిగుబడి కూడా అందలేదని.. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అంచనా ప్రకారం ఎకరానికి10 నుంచి 12 కింటాలు వరకు రావాల్సిన పత్తి ఈ ఏడాది అకాల వర్షాలతో నాలుగు కింటాలుకూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. అందు

ఆపదలో ఆదుకోవడం అభినందనీయం

డిపో మేనేజర్ కె సుందర్

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 24 నిజం చెపుతా%శీ% న్యూస్

అందరితో ఆప్యాయంగా పలకరిస్తూ తన ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ గత నెలలో ప్రమాదవశాత్తు మరణించిన అద్దె బస్సు డ్రైవర్ శ్రీను కుటుంబానికి 75000/- రూపాయలు వారి కుమార్తె పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డ్ చేయడం మరో అద్దె బస్సు డ్రైవర్ వీరస్వామి కుటుంబానికి 36000/- రూపాయలు,, ఆర్టీసీ కండక్టర్ ప్రకాష్ కుటుంబానికి 45 వేల రూపాయలు డిపో కార్మికులందరూ స్పందించి ఆర్థిక సహకారం అందించటం అభినందనీయమని డిపో మేనేజర్ కే. సురేందర్ అన్నారు. స్థానిక సూర్యపేట డిపో లో కార్మికుల ఆర్థిక సహకారం ద్వారా వచ్చిన డబ్బులను బాధిత కుటుంబాలకు అందించి వారు మాట్లాడుతూ 40 రోజుల వ్యవధిలోనే ఇద్దరు కార్మికులు, ఒకరు కార్మికుల కుటుంబ సభ్యులు ప్రమాదవశాత్తు మరణించారని కార్మికులకు వేతనాలు తక్కువగా ఉన్న కూడా గొప్ప మనసు ఉన్నదని చాటి తమ కుటుంబ సభ్యుల వలె ఆర్థిక సహకారం 1,60,000/-(ముగ్గురికి) అందించడం గొప్ప గర్వకారణం అని అన్నారు. కార్మికులందరూ ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ప్రయాణాలు చేసే సందర్భంలో హెల్మెట్ ని కచ్చితంగా ఉపయోగిస్తూ తమ ప్రాణాలు తమ చేతిలో ఉన్నాయనే ఆలోచనతో జాగ్రత్తగా వాహనాలని నడపాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) బి. సైదులు, సీనియర్ అసిస్టెంట్ పుల్లయ్య, బత్తుల సుధాకర్, ఎస్ ఎస్ గౌడ్, అద్దె బస్సు ఓనర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, సెక్యూరిటీ కానిస్టేబుల్ హరీష్ , ఎస్ డి ఐ ఘనీ, శ్రీకంట్లం, పవన్, జాన్ రెడ్డి, చారి, బి యస్ రెడ్డి,భాస్కర్, డి సి నాయక్,యూసుఫ్, అయోధ్య,చక్రయ్య,యాదగిరి, ఎల్లయ్య,ప్రభాకర్ మెంచు వెంకన్న, అనిల్,శంకర్, మల్లయ్య, ఎలేంద్ర, వినోద్,అద్దె బస్సు ఓనర్లు, డ్రైవర్లు, గ్యారేజీ కార్మికులు పాల్గొన్నారు.

డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,పెడమర్తి ఇంద్ర బాబుకు ఘన సన్మానం

హుజూర్ నగర్ అక్టోబర్ 24 నిజం చెపుతాం

డిఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ జిల్లా పంచాయతీ సెక్రటరీ ఫోరమ్ అధ్యక్షులుకు సన్మానం తెలంగాణ పంచాయతీ సెక్రటరీ జిల్లా ఫోరం అనుబంధం సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పిడమార్తి ఇంద్రబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హుజూర్ నగర్ టోన్ హాల్ నందు డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తన మిత్ర బృందంతో ఇంద్ర బాబు కు శాలువాతో పూల బొకేతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికవ్వడం చాలా సంతోషంగా ఉందని,ఇంద్ర బాబు మంచి మనసు, మృదు స్వభావి, తోటి వారు ఆపదలో ఉంటే ఆదుకునే వ్యక్తి, సేవ గుణం కలవాడు ఇటువంటి మంచి మనసున్న మా ఇంద్ర బాబు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బుల్లెద్దు అరుణ్, పాశం నరసింహారావు, ఇట్టి మల్ల వినోద్, కామల్ల రాజా,నూక తొట్టి ప్రమోద్, తాళ్ల ప్రసాద్ ,లచ్చి మల్ల హరీష్, ఉండేటి కిషోర్, కోల్లపూడి ఇస్సాక్ , చుట్ట గొల్ల నాగేందర్,శ్రీధర్, శ్రీనివాస్,విజయ్ సారధి , తదితరులు పాల్గొనడం జరిగింది

కాంగ్రెస్ ఎన్నికలముందు ఇచ్చిన6 గ్యారెంటీలు అమలు చేయాలి.

- రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలి.
- రైతు భరోసా వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలి
- జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 24 నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేట టౌన్ : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీ స్కీం లను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని సీతారాంపురం ప్రియదర్శిని ఐటిఐ కాలేజీలో జరిగిన సిపిఎం పార్టీ సూర్యాపేట వన్ టౌన్ మహాసభకు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అర్వపల్లి లింగయ్య, గండమల్ల భాగ్యమ్మ, షేక్ సైదులు అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని బ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నరసింహారావు, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు మామిడి సుందరయ్య, మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య,కప్పల సత్యం, షేక్ సైదులు, గండమల్ల భాగ్యమ్మ, పిట్టల రాణి, గుండెపురి శశిరేఖ,పోతురాజులక్ష్మి,షేక్ గౌస్, ఒట్టే ఎర్రయ్య, మాధగోని మల్లయ్య, ఏర్పుల శేఖర్, రావుల నాగరాజు, రాచూరి జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన సందర్భంగా అయ్యప్ప లకు అన్నదానం సంతోష్ కవిత దంపతులు

పెన్ పహాడ్ అక్టోబర్ 24 నిజం చెపుతాం:

మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామ నివాసి మేకపోతుల సంతోష్ జన్మదిన పుట్టినరోజు సందర్భంగా వందమంది అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమము మేకపోతుల సంతోష్ ధర్మపత్ని కవిత అన్నదాన కార్యక్రమము ఉమ్మడి అన్నారం శ్రీ కనక దుర్గా భవాని దేవాలయములో అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమము చేపట్టినారు. అయ్యప్ప స్వాములకు తీర్థప్రసాదాలు అన్న ప్రసన్న కార్యక్రమము చేయడం ఎంతో పుణ్యఫలమని అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పదని హరిహరపుత్ర అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసే అవకాశం రావడం చాలా సంతోషకరమని ఆ అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు మా కుటుంబం పై మాపై ఉండాలని ఆయన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి నమస్కరించినారు వారికి వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అయ్యప్ప స్వాములు రామినేని ఆనంద్ , మీసాల వెంకన్న, జల్లా సాయిరాం, అప్పయ్య ,సత్యనారాయణ, ఉపేందర్, శ్రావణ్, సుమారుగా 100 మంది అయ్యప్ప స్వాములు వారి కుటుంబ సభ్యులను మేకపోతుల మట్టయ్య ధర్మపత్ని జయమ్మ కుటుంబ సభ్యులను అయ్యప్ప స్వాములు ఆశీర్వదించినారు....

స్వదేశీ మేళా లో దద్దరిల్లిన సతీష్ డప్పు కళా బృందం డప్పులు దరువు

గరిడేపల్లి అక్టోబర్ 24 నిజం చెపుతాం:

నెక్లెస్ రోడ్డులో గల పీపుల్ ప్లాజా ఆవరణలో ఏర్పాటు చేసిన స్వదేశీ మేళా వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మహిళా డప్పు కళాకారులూ బృందం పాల్గొని డప్పులు దరువులు మోత మోగించి చక్కని ప్రతిభను కనబర్చారు . ఉమ్మడి రాష్ట్రములో పాటు జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ ను గుర్తించడం సంతోషకరం అని అన్నారు. స్వదేశీ జాగరణ మంచ్ %ఉ% సవాళంభి భారతీ అభినవ్ సంస్థ ల డప్పులా దరువు ప్రదర్శన చేయటం సంతోషకారం అని అన్నారు.అవకాశం కల్పించిన అనిల్ కుమార్ కీ కృతజ్ఞతలు తెలిపారు ప్రదర్శన అనంతరం డప్పు సతీష్ యాజమాన్యం వారి చేతులు మీదుగా సన్మానం అందజేశారు.నారీశక్తిలో భాగంగా మహిళలే డప్పులు కొట్టడం గల్లీ నుండి ఢిల్లీ డప్పులు కొట్టడం ఆనందంగా ఉంది అని మాస్టర్ అమరవరపు సతీష్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.స్వదేశీ మేళా పోగ్రామ్ లో సతీష్ మహిళా డప్పు కళాకారులందరు అపర్ణ, చంద్రకళ, రేణుక, రమణ, రాణీ, వెంకటమ్మ, ధనమ్మ, లావణ్య, ధనలక్ష్మి, నవ్య, వీరబాబు, శోభన్, ఎలీషా,ఉపేంద్ర తదితర కళాకారులూ పాల్గొన్నారు. చక్కని అవకాశం కల్పించిన స్వదేశీ మేళా యాజమాన్యం వారికీ సతీష్ డప్పు కళాబృందం కృతజ్ఞతలు తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

ఈ సంవత్సరం దీపావళి ఎప్పుడు జరుపుకోవాలి..?

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 24 : దీపావళి పండుగను ఏటా ఆశ్వయుజ మాసంలో అమావాస్య రోజు జరుపుకుంటారు. వేద క్యాలెండర్ ప్రకారం ఈ సారి అక్టోబర్ 31న మ.3.52 గంటలకు అమావాస్య ప్రారంభమవుతుంది. ఈ అమావాస్య నవంబర్ 1 సా.6.16 ని.కు ముగుస్తుంది. దీని ప్రకారం 31న సా.5.36 నుంచి 6.16 వరకు లక్ష్మీ పూజ ముహూర్తం ఉంది. ప్రభుత్వం కూడా 31నే సెలవు ఇచ్చింది. అయితే దృక్ పంచాంగం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో నవంబర్ 1న దీపావళి జరుపుకోనున్నారు.

'దానా' తుఫాను పట్ల అధికారలు అప్రమత్తంగా ఉండాలి

వైద్య, రెవెన్యూ, పోలీసు శాఖలతో పాటు ఇతర శాఖలు అధికారులందరూ అందుబాటులో ఉండాలి అని ఆదేశం

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుంగా ముందస్తు చర్యలు తీసుకోవాలిలి

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 24 : బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుఫాను పట్ల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాను తీవ్రత నేపథ్యంలో ఈనెల 24 నుంచి జిల్లాలో భారీ వర్షాలు కురవనున్నాయని, వాతావరణ శాఖ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో సముద్ర, నదీ తీర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందుస్తుగా అన్ని ఏర్పాట్లూ చేయాలని సూచించారు. అవసరమున్న చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేయాలని చెప్పారు. గండ్లు పడే అవకాశమున్న చెరువులు, కరకట్టలు, కాలువల పై నిఘా ఉంచి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వరద ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న గ్రామాలను గుర్తించి అవసరం మేరకు వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వైద్య, రెవెన్యూ, పోలీసుశాఖలతో పాటు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంచాలని చెప్పారు. అత్యవసరమైన వారు ఫోన్‌లో సంప్రదించే విధంగా సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో ఎప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడుతూ తుఫాన్ తీవ్రతపై క్షేత్ర స్థాయి సమాచారం అడిగి తెలుసుకుంటున్నారు.

టిడిపి సభ్యత్వం ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి సాన శ్రీను

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 24 : కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, కరకుదురు గ్రామంలో తూర్పుగోదావరి జిల్లా టిడిపి కోశాధికారి సాన శ్రీను మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలవుతుందని, సభ్యత్వ రుసుము వంద రూపాయలని సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు రెండు లక్షల నుంచి ఐదు లక్షలు వరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచడం జరిగిందన్నారు. అలాగే ఎవరైనా ప్రమాద వశాత్తు చనిపోతే మట్టి ఖర్చులకు పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎవరైనా చనిపోతే రెండు లక్షల రూపాయలు మాత్రమే ఇన్సూరెన్స్ ఉండేదని, కానీ ఇప్పుడు కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రెండు లక్షల రూపాయలను ఐదు లక్షల రూపాయలు వరకు పెంచడం జరిగిందన్నారు. కావున ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం సభ్యత్వం నమోదు చేసుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి సాన శ్రీను అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాల వీరబ్రహ్మం, సానా రాజు, జుత్తుక చిన్నబ్బాయి, ముప్పిడి విద్యాసాగర్, నందిగం సూర్యనారాయణ, బుద్దాల చక్ర రావు,అడబాల సత్యనారాయణ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వద్దు

ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతీపురం, అక్టోబరు 24(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రజలకు సేవలు అందించాల్సిన ఉద్యోగులు విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. గురువారం ఎమ్మెల్యే విజయ్ చంద్ర తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు ఉద్యోగుల హాజరు రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు విద్యార్థులకు అవసరమైన క్యాస్ట్, ఇన్కమ్ నేటివిటీ తదితర సర్టిఫికెట్లు జారీలో జాప్యం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తించారు పెండింగ్లో ఉన్న సర్టిఫికెట్లను తక్షణమే పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు అనంతరం మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించారు కొత్తగా విధుల్లో చేరిన టౌన్ ప్లానింగ్ అధికారి తో పలు విషయాలు చర్చించారు పురపాలక అధికారులు సిబ్బంది తాగునీరు పారిశుద్ధ్యం వీధి దీపాల నిర్వహణ తదితర పనులు సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఎదురవకూడదని ఏదైనా సమస్య ఉంటే తక్షణం పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సామర్లకోట రైల్వేస్టేషన్ లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 24 : దానా తుపాను కారణంగా రాకపోకలు ప్రభావితమవడంతో కాకినాడ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని సామర్లకోట, రాజమండ్రీ, తుని రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు సమాచారం అందించేందుకు హెల్ప్ డెస్కు ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలు, రైళ్ల రద్దు, ఆలస్యం వంటి సమాచారాన్ని అందిస్తున్నాయి. సామర్లకోట హెల్ప్ డెస్క్ నంబర్ 0884-2327010, రాజమండ్రీ 0883-2420541, తుని 08854-252172లను సంప్రదించాలని అధికారులు సూచించారు.

ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు స్థల సేకరణ

భవిష్యత్తులో మరిన్ని గృహ నిర్మాణాలకు స్థలాలు గుర్తింపు

స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, అక్టోబర్ 24(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఇందుకోసం అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని తెలిపారు. పాచిపెంటలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రాంతాలను గుర్తించడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉంటుందని, తద్వారా ఆర్థిక పురోగతి లభించగలదని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే ప్రస్తుతం నిర్మిత మవుతున్న గృహాలతో పాటు రానున్న రోజుల్లో కూడా మరిన్ని గృహ నిర్మాణాలకు స్థలం అవసరం అవుతుందని పేర్కొన్నారు. ఇందు కోసం ఇప్పటినుంచే గృహ నిర్మాణాలకు అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రతి మండలంలో ప్రభుత్వ భూముల వివరాలు ఉంటాయని, వాటిలో గ్రామ కంఠానికి, రహదారికి దగ్గరగా ఉండే స్థలాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భవిష్యత్తులో ఏర్పాటుకాబోయే ఇండస్ట్రియల్ పార్క్, గృహ నిర్మాణాల కొరకు అనువుగా ఉండే ప్రాంతాలను ఇప్పటి నుంచే గుర్తించి సిద్ధం చేసుకోవాలని సూచించారు.రెవిన్యూ శాఖలోని పలు అంశాలపై సబ్ కలెక్టర్లు, తహశీల్దార్లు,సర్వేయర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.

రీసర్వే జరుగుతున్న గ్రామసభల తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ రైతుల సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించాలని అన్నారు. అలాగే గ్రామసభలు నిర్వహించి మార్పులు, చేర్పులు చేసిన రీసర్వే రికార్డులు పక్కాగా ఉండాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా పట్టాల సబ్ డివిజన్ చేసుకోవచ్చనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలని వీఆర్ఓ లను ఆదేశించారు. కోర్టు కేసులు లేకుండా భూసమస్యలు పరిష్కరించాలని, పాత కేసులను కూడా పరిష్కరించు కోవాలని కలెక్టర్ తహశీల్దార్లకు తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు నడుచుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు అశుతోశ్ శ్రీ వాస్తవ, యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జి.కేశవ నాయుడు, మండల తహశీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు..

బూరిగ విజయలక్ష్మి ప్యానల్ ఘనవిజయం

అభినందించిన ఎపి ఎన్జీవో సంఘ నాయకులు

కాకినాడ, అక్టోబర్24 (నిజం చెపుతాం ప్రతినిధి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ నర్సింగ్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు హోరాహోరిగా జరిగాయి. కాకినాడ ప్రభుత్వ గవర్నమెంట్ ఆసుపత్రిలో జరిగిన ఎన్నికలలో జిల్లా అధ్యక్షురాలుగా బురిగా విజయ లక్ష్మి , గణ విజయం సాధించారు, ఉపాధ్యక్షురాలుగా బోడే రాణి జిల్లా , జిల్లా కార్యదర్శిగా గట్టు ప్రమోద , జిల్లా కోశాధికారిగా కాకి వెంకట పరమేశ్వరి విజయం సాధించారు. ఐదు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన పదవులకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన వారిని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏ.పి.ఎన్.జి.జి. ఓ . సంఘం అధ్యక్షులు గుద్దటి రామామోహన రావు, జిల్లా కార్యదర్శి పి.వెంకట కృష్ణ కార్యదర్శి , రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు , సరేళ్ళ చంద్రరరావు, కాకినాడ యూనిట్ అధ్యక్షులు ఎ.సత్తిరాజు శుభాకాంక్షలు తెలిపారు.

కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు.తెలిపినలివెల్లాల.మధుసూధన్ శర్మ

ఆదోని అక్టోబర్ 23 (నిజంచెబుతాం)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఎండోమెంట్ దేవస్థాన పాలకమండలి కమిటీలలో మరియు ప్రతి పాలకమండలి కమిటీలో ఇద్దరు బ్రాహ్మణులు ఉండే విధంగా చూస్తామని అందుకు అనుగుణంగా బిల్లును శాసనసభ లో ఆమోదించడానికి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని బిజెపి నాయకుడు వెల్లాల మధుసూదనశర్మ కౌన్సిలర్ వి.లలితమ్మ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పరిపాలనలో బ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం జరిగిందని, అందువల్ల బ్రాహ్మణులు ఆర్థికముగా, రాజకీయంగా, సామాజికంగా చాలా కష్టనష్టాలను ఎదుర్కొన్నారన్నారు ఇప్పుడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన బ్రాహ్మణులకు ఆత్మాభిమానం పెరుగుతుందని సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి పురేంధేశ్వరికి ఆదోని ఎమ్మెల్యే పార్థసారథికి మరియు కూటమి నాయకులందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు లలితామధుసూధనశర్మ దంపతులు తెలియచేసారు.

ట్రాఫిక్ నియమ నిబంధనలు పై అవగాహన సదస్సు

కాకినాడ,అక్టోబర్ 24(నిజం చెపుతాం ప్రతినిధి):

గౌరవనీయులైన కాకినాడ జిల్లా ఎస్పీ గారు, శ్రీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్ వారి ఉత్తర్వులు మేరకు, కాకినాడ %ాణ్ణూ% శ్రీ రఘువీర్ విష్ణు గారి పర్యవేక్షణలో,

కాకినాడ పట్టణంలోని బాలాజీ చెరువు సెంటర్ వద్ద ఉన్న టీటీడీ కళ్యాణ మండపం నందు ట్రాఫిక్ 1%ఉ%2 ఇన్స్పెక్టర్, %చీ% .రమేష్, %ణ%. రామారావు గారు, మరియు 1 పట్టణ %ాడూ ్రూ%., సి.ఐ., %వీ% . నాగదుర్గారావు గారు సంయుక్తంగా నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమంలో భాగం గా సైబర్ క్రైమ్ నేరముల గురించి మరియు ట్రాఫిక్ నిభందనలు గురించి మరియు రోడ్ యాక్సిడెంట్లను నిర్మూలించాలనే ఉద్దేశంతో అవగాహనా కార్యక్రమమును, కాకినాడ టౌన్ నందు ఉన్న ఆటో యూనియన్ సభ్యులకు మరియు ఆటో డ్రైవర్ లకు అవగాహనా సదస్సు ను నిర్వహించి అనంతరం పోలీస్ అమరవీరుల దినోత్సవం-2024 భాగంగా ర్యాలీని

నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమములో ఈ క్రింది సూచనలు చేయడం జరిగినది. 1) ఆటో డ్రైవర్స్ అందరు తప్పనిసరిగా లైసెన్సు మరియు వాహనానికి సంబంధించి అన్ని రికార్డ్స్ కలిగి ఉండాలని, 2) ఆటో నడిపేటప్పుడు తప్పని సరిగా యూనిఫామ్ ధరించాలని, అదేవిధంగా ప్యాసింజర్ ఆటోలో ముగ్గురు కన్నా ఎక్కువగా మందిని తీసుకువెళ్లరాదని,3) ఆటో డ్రైవరుకి ఇరువైపులా మరియు ఆటోకి వెనక భాగంలో డోర్ తీసి ప్రయాణికులను కూర్చో పెట్టరాదని, పరిమితికి మించి తీసుకుని వెళ్లరాదని, మరియు ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడాలని, 4) స్కూల్ పిల్లల్ని తీసుకు వెళ్లే ఆటోలో ఆరుగురు మించి తీసుకువెళ్లకూడదని, స్కూల్ పిల్లలు బ్యాగ్స్, క్యారేజెస్ ఆటో కి ఇరువైపులా వ్రేలదదిస్తూ ప్రయాణించరాదు అని, 5) ట్రాఫిక్ రూల్స్ అందరూ తప్పని సరిగా పాటించాలని మరీ ముఖ్యంగా అసాంఘిక కార్యక్రమాలు మీ దృష్టికి వచ్చినట్లు అయితే వెంటనే, 112 కి కాల్ చేసి చెప్పాలని తదుపరి ఆటో డ్రైవర్స్ తో పోలీస్ అమరవీరుల దినోత్సవం-2024 సంబంధించి ర్యాలీని నిర్వహించడం అయినది.

పట్టబద్రుల ఎమ్మెల్సీగా రాజశేఖరంను గెలిపించుకోవాలి

కాకినాడ, అక్టోబర్ 24(నిజం చెపుతాం ప్రతినిధి): ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా తమ కూటమి పార్టీలు మద్దతు ఇస్తున్న సీనియర్ టీడీపీ నాయకులు పేరాబత్తుల రాజశేఖరంను గెలిపించుకోవాలని ఎన్డీఏ కూటమి కోరింది. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్సీ ఎన్నికపై ఆ పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టబద్రుల నియోజవర్గం తరఫున పోటీ చేస్తున్న రాజశేఖరంను గెలిపించుకోవాలని కూటమి నేతలు చెప్పారు. నవంబర్ ఆరో తేదీ లోగా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థి రాజశేఖరం సభకు పరిచయం చేసుకున్నారు. ఈ సమావేశంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, సూపర్ బజార్ చైర్మన్ నర్సింగ్ ఆదినారాయణ కూటమి నాయకులు సీ రామ్ కుమార్, మల్లిపూడి వీరు, పెంకే శ్రీనివాస్ బాబా, ఒమ్మి బాలాజీ, తుమ్మల రమేష్, జహీరుద్దీన్ జిలాని, గుత్తుల రమణ, సంగాని నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు, ముగ్గుళ్ల బాబూరావు, చిందాన సూరిబాబు, నమ్మి సత్య వేణి, పిల్లారిశెట్టి రాజేశ్వరి, సుంకర తిరుమల కుమార్, తదితరులు పాల్గొన్నారు

అసంపూర్తిగా ఉన్న గోవాడ రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయ్యండి.

పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో మాట్లాడిన బీజేపీ నాయకులు బో%శీ%డ్ల. చిరంజీవి

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా. అక్టోబర్ 24

న్యూస్.సంకాడ పంచాయితీ గోవాడ రోడ్డును పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో మాట్లాడిన బీజేపీ నాయకులు చిరంజీవి.

చిరంజీవి మాట్లడుతూ గో%శీ%వాడ గ్రామా ప్రజలతో సమావేశం అవ్వడం జరిగింది. కొత్తూరు నుండి గో%శీ%వాడ గ్రామానికి 2007 లో రోడ్డు సెంక్షన్ అయ్యితే ఇప్పటి వరకురోడ్డు పూర్తి కాలేదు. ప్రపోజల్ లో వున్నప్పటికీరోడ్డు ఆగిపోవడానికి గల కారణాలు ఏమిటో అని పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో మాట్లాడి అక్కడున్న సమస్యలు అడిగి తెలుసుకుని గ్రామసమస్యలు పరిష్కరించేలా చూస్తామని చిరంజీవి హామీఇచ్చారు.

ప్రభుత్వ శాఖల చుట్టు స్పందన కార్యక్రామల చుట్టు తిరిగి తిరిగి అలసి పోయిన గ్రామస్తులు కేంద్రప్రభుత్వం సహకారంతో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో నెరవేరుతున్న సమస్యలు పరిష్కరించేలా చూడాలని చిరంజీవికి గ్రామస్తులు వినతిపత్రాన్ని అందజేశారు. దానితో పాటు గ్రామంలో పర్యాటక జలపాతం వున్నది దానిని పర్యాటక శాఖ దృష్టికి తీసుకువెళ్ళి గో%శీ%వాడ జలపాతానికి ప్రభుత్వం గుర్తించింది పర్యాటకంగా గుర్తించాలని కోరారు

ఆదివాసీ రైతులకు ఐరన్ ఫెన్సింగ్ ఇప్పించండి:ఆదివాసీ పార్టీ

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అక్టోబర్ 24 ఆదివాసీ రైతులకు ఐరన్ ఫెన్సింగ్ ఐటిడిఏ ద్వారా ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ ని ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు,రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు డా.పి.రామక్రిష్ణ కోరారు.బుధవారం పాడేరులో కలెక్టర్ రేట్ సమావేశమందిరంలో ఆదివాసీల స్థితిగతుల మీద జరిగిన చర్చా సమావేశంలో పాల్గొన్న భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష,కార్యనిర్వహణ అధ్యక్షులు రాజబాబు,రామక్రిష్ణలు పాల్గొని

ఆదివాసీ రైతులకు,యువతకు ప్రభుత్వం నుండి సహాయం చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు.జిల్లాలో ఆదివాసి రైతులు ఖరీఫ్ సీజన్ లో ఒక పంట మాత్రమే పండిస్తున్నారు,ఎరబీ సీజన్ సమయంలో పశువులను కట్టుకోకుండా వదిలివేయడంతో రెండో పంట వేసుకోవడానికి కుదరటం లేదు. అలాగే కర్రలతో కంచె కట్టుకొన్న ఒక సంవత్సరంలోనే ఆ కంచె పాడైపోతుంది,తిరిగి కంచె కట్టుకోవడానికి వేలాది రూపాయలు ఖర్చు అవడమే కాకుండా,అడవిలో కలప కూడా దొరకటం లేదు. కావున ఆదివాసి రైతులకు ఐరన్ ఫెన్సింగ్ (ఇనప తీగ కంచె) ఐటిడిఏ ద్వారా ఇప్పించినట్లయితే రైతులు ఖరీఫ్ సీజన్ తో పాటు రబీ సీజన్ కూడా ఉపయోగించుకొని రెండో పంటను పండించుకోగలరని,ఆదివాసీ రైతుల పొలాలకు విద్యుత్ సౌకార్యం కల్పించి,బోర్లు కొట్టించి మోటర్ సదుపాయం కల్పించాలని,రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఉండటం లేదు.రైతులు పెట్టుబడి పెట్టుకోవడానికి డబ్బులు లేక దళారి వ్యవస్థ (దళారి చౌకార్లు)మీద ఆధారపడుతున్నారని,దళారులు మోసపుకాటలతో మోసం చేస్తున్నారు.అంతే కాకుండా ఉన్న ధర కన్నా తగ్గించి కొనటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, చింతపల్లి,జీకే వీధి మండలాలో కాఫీ,మిరియాలు బాగా పండుతాయి,ప్రతి గ్రామంలో ఉండే చెరువులలో చేపల పెంపకాన్ని ప్రోత్సహించాలని,ఫాబ్రిక్ ఇటుకలు,సిమెంట్ ఇటుకలు,మట్టి ఇటుకలు తయారు చేయడంలో యువతకు శిక్షణ కల్పించి యంత్ర సామాగ్రిని సబ్సీడి ద్వారా ఇవ్వాలని కలెక్టర్ ని వినతి పత్రంలో కోరారు.

భూముల మ్యుటేషన్ గిరిజనుల హక్కు

అక్రమ వసూళ్లకు పాల్పడితే సస్పెన్సన్ తప్పదు

గిరిజనులకు సక్రమంగా రేషన్ పంపిణీ

జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్

నిజం జీకే వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అక్టోబరు 24 గిరిజన ప్రాంతంలో భూముల మ్యుటేషన్లు గిరిజనుల హక్కుని గిరిజన భూములను నిర్దిష్టమైన గడువులోగా మ్యుటేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్ ఆదేశించారు. గురువారం స్థానిక ప్రైవేటు కల్యాణ మండపంలో పాడేరు డివిజన్ రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి మ్యుటేషన్లకు నోటరీ అఫిడవిట్లు తీసుకోవాలసిన అవసరం లేదని స్పష్టం చేసారు. నోటరీ అడుగుతున్నారని ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మ్యుటేషన్ చేయడానికి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు ఫిర్యాదులు వస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. మ్యుటేషన్ సర్వేకు వెళ్లినపుడు భూ యజనులు ఎవరు ? ప్రస్తుతం భూమి పై ఎవరు సాగులో ఉన్నారని పరిశీలించాలని సూచించారు. సమాచారం పూర్తిగా సేకరించి వి.ఆర్. ఓ లాగిన్ నుండి ఆర్. ఐ. కి ఆర్ ఐ నుండి తాహశీల్దారు లాగినికి పంపించి 30 రోజులలోగా మ్యుటేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వి. ఆర్. ఓల రిపోర్టు మేరకు మ్యుటేషన్ జరగాలని స్పష్టం చేసారు. తాహశీల్దారుల లాగిన్లో 275 ముటేషన్లు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. అదే విధంగా వి ఆర్ ఓల లాగిన్ లో 84 ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గిరిజన ప్రాంతంలో పేదలకు రేషన్ చాలా ముఖ్యమని రేషన్ పంపిణీలో జాప్యం జరగకూడదన్నారు.

లబ్దిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేయాలని చెప్పారు. తాహశీల్దారులు రేషన్ షాపులు, ఎం ఎల్ ఎస్ పాయింట్లను తనిఖీ చేసి రేషన్ సక్రమంగా పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. రేషన్ పంపిణీకి వి. ఆర్. ఓలు సమయానికి అథెంటికేషన్ వేయడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రేషన్ డీలర్లు ఖాళీలు ఉంటే ప్రతిపాదనలు పంపిస్తే భర్తీ చేస్తామని అన్నారు. రేషన్ బియ్యం ఎక్కడైనా పక్కదారి పడితే సంబంధిత సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగిస్తామని హెచ్చరించారు. ఎం.డి.యు ఆపరేటర్లను తనిఖీ చేయాలని తాహశీల్దారులకు సూచించారు. భూముల సర్వే సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న సర్వే ఫొటోలను సేకరించి తాహశీల్దారు గ్రూపులో పొందుపరచాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పైనే ఉందన్నారు. ప్రభుత్వ భూములు, బంజరు భూములు అన్యాకంతం జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. మీకోసంలో స్వీరించిన ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. సెల్ టవర్లు నిర్మాణాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయని అన్నారు. సెల్ టవర్ల వలన రేడి యేషన్ ఉండదని జియో అధికారి సత్యా తెలియ జేసారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డి. ఆర్. ఓ. బి. పద్మావతి, పి. యం. యు ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, 11 మండలాల తాహశీల్దారులు, డిప్యూటీ తాహశీల్దారులు, ఆర్. ఐలు, వి. ఆర్. ఓలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం గాజువాక :నిజం చెపుతాం ప్రతినిధి :%ూజూ౫ఇట% గాజువాక యూనిట్ సర్వసభ్య సమావేశం. శ్రీకృష్ణ యాదవ్ కల్యాణ మండపంలో గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కారిక్రమానికి ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు,జాతీయ్య జ్నలిస్ట్ సంఘ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు హాజరయ్యారు.ఈ కారిక్రమంలో నూతన కార్యావర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గాజువాక యూనిట్ గౌరవ అధ్యక్షుడిగా డి. నారాయణ రావు (ఆంధ్రజ్యోతి)అధ్యక్షుడిగా పితానిసూర్య ప్రసాద్(అజాద్)ఉపాధ్యక్షులుగా ఎం. గిరిబాబు (ఆంధ్రజ్యోతి) టి. రమణారావు (ప్రజాశక్తి) కార్యదర్శి గా ఎన్. నాయుడు బాబు (సుమన్ టీవీ) జి. రాంబాబు (రేపటి ఉదయం) ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వరలక్ష్మి శిరీష(ఆంధ్రప్రభ) బాలు (ఆజాద్) సహాయ కార్యదర్శిలుగా జి. రాజు (గ్రేటర్ న్యూస్) ఎండి.సిదిక్ (మహాటీవీ) బాలు (ఎస్ డి వి) సిహెచ్. సంతోష్ (బి ఆర్ కె) కార్యవర్గ సభ్యులుగా గణేష్ (ఐ న్యూస్) సిహెచ్. శ్రీనివాస్ (ది విసిట్) ఎం. రాజు (ఈటీవీ)ఎం. కనకరాజు ఎల్లాజీ(కే ఎన్ ఆర్) సుధాకర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కార్యవర్గాన్ని జిల్లా యూనియన్ జిల్లా, జిల్లా అధ్యక్షుడు పి.నారాయణ ప్రకటించారు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కసిరెడ్డి వెంకటరమణ ను ఈ సందర్భంగా ప్రకటించారు. యూనిట్ గౌరవ సలహాదారులుగా ఎన్ జగదీష్ (ఈనాడు). ఏం కామేశ్వరరావు ఎల్ రాజు (వార్త)కే.సూర్యప్రసాద్ లను నియమించారు ఈ కార్యక్రమంలో గాజువాక మల్కాపురం పెదగంట్యాడ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పాత్రికేయులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి లో ప్రజలకు సైబర్ నేరాలు,మత్తుపదార్థాల వినియోగం,మహిళా భద్రతా పై అవగాహన కల్పించాలి - విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి

స

పార్వతీపురం, అక్టోబరు 24(నిజం చెపుతాం ప్రతినిధి) : బలిజిపేట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఐపీఎస్ , జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ తో కలిసి బలిజిపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. డీఐజీ కి జిల్లా ఎస్పీ , పార్వతీపురం సబ్ %-% డివిజన్ అధికారి, పార్వతీపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ,బలిజిపేట ఎస్సై పూలమొక్కలను అందజేసి సాదర స్వాగతం పలికారు.అనంతరం డీఐజీ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీస్ స్టేషన్ యొక్క పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో పచ్చదనానికి ప్రతీకగా మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.2022, 2023, 2024 మూడు సంవత్సరాల పెండింగ్ లో ఉన్న కేసులను మరియు క్రైమ్ రికార్డులను, కేసు నమోదు మొదలు, కోర్టు డిస్పోజల్ వరకు గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసుల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్ కేసుల దర్యాప్తు, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, చీటింగ్, ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లు, స్టేషన్ లో నిర్వహిస్తున్న జనరల్ డైరీ, డ్యూటీ రోస్టర్, ప్రాపర్టీ రిజిస్టర్, కోర్ట్ కు సంబంధించిన రికార్డ్స్ మరియు ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసులలో దర్యాప్తు జరుగుతున్న విధానం, పురోగతి గూర్చి ఆరా తీసి, సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధి విధానాలపై దిశానిర్దేశం చేసారు ./ఈ తనిఖీ లో రేంజ్ డీఐజీ తో జిల్లా ఎస్పీ ఎస్.వి మాధవ్ రెడ్డి,ఐపిఎస్, పార్వతీపురం సబ్ %-% డివిజన్ అధికారి అంకిత సురాన,ఐపిఎస్ పార్వతీపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు,బలిజిపేట ఎస్సై సింహాచలం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈఓ-1 అసోసియేషన్ విజయనగరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

జిల్లా అధ్యక్షులుగా రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా విమలమ్మ

పార్వతీపురం అక్టోబరు 24(నిజం చెపుతాం ప్రతినిధి) : మండల విద్యాశాఖ అధికారులు 1(ఎంఈవో1) అసోసియేషన్ విజయనగరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎంఈవో 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టరేట్ వద్ద విజయనగరం జిల్లా ఎంఈవో 1ల సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామభద్ర పురం ఎంఈవో1 తిరుమల ప్రసాద్ అధ్యక్షతనగురువారం నిర్వహించారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఎస్ కోట ఎంఈవో 1 బి నరసింగ రావు వ్యవహరించారు. జిల్లా అధ్యక్షులుగా గరివిడి ఎంఈవో 1 గా పనిచేస్తున్న పి రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గా గజపతి నగరం ఎంఈవో 1 గా పని చేస్తున్న ఎస్ విమలమ్మ, జిల్లా గౌరవ అధ్యక్షులు గా భోగాపురం ఎంఈవో 1 ఎం రమణ మూర్తి, జిల్లా సలహాదారులు గా యూఎస్ ఎన్ మూర్తి (నెల్లిమర్ల)ట్రెజరర్ గా త్రినాథరావు (తెర్లాం)జిల్లా ఉపాధ్యక్షులుగా ఆర్ ప్రసాద రావు (ఆర్ ఆమదాలవలస) ఎస్ భాను ప్రకాష్ (గుర్ల) పి ప్రవీణ్ కుమార్ (రాజాం) జిల్లా కార్యదర్శులు గా ఆర్ శ్రీదేవి (కొత్తవలస) జె జయశ్రీ (జామి) జాయింట్ కార్యదర్శులు గా పి లక్ష్మణ దొర (బాడంగి) ఎం వెంకట రావు (దత్తిరాజేరు)తదితరులను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. ఈ సంధ్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో 1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం మాట్లాడుతూ ఎంఈవో 1లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ కల్పించాలని, బదిలీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతన జిల్లా కమిటీకి అభినందనలు తెలియజేశారు.

నేడు మీకోసం లో విపత్తు సంబంధిత ఫిర్యాదులకు ప్రత్యేక కౌంటర్

– నిజం న్యూస్ జీకే వీధి ప్రతినిధి అల్లూరి జిల్లా అక్టోబర్ 24

–జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు, న్యూస్: ఈనెల 25వ తేదీ శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో యధావిధిగా మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులకు సంబందించి ఫిర్యాదులు స్వీకరించడానికి ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ గా అందే ఫిర్యాదులతో పాటు విపత్తులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా స్వీకరించడం జరుగుతుందని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. విపత్తులకు సంబంధించిన ఫిర్యాదులను ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో మాత్రమే అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులు గమనించి విపత్తులకు సంబంధించిన ఫిర్యాదులను ఆ కౌంటర్ వద్దనే సమర్పించాలని సూచించారు.

కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే మళ్లీ సమ్మెకు సిద్ధం

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 24 కాఫీ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయకపోతే నవంబర్,1తేది నుండి సమ్మెకు, సిద్ధం అవుతున్న కాఫీ కార్మికులు, అల్లూరి సీతారామరాజు జిల్లా జికెవీది మండలం ఆర్,వి నగర్ లో 24,10,2024, గురువారం సమావేశం అయ్యారు ఈసమావేశంలో సిఐటియు, మాజీ జిల్లా, నాయకులు అంపురంగి బుజ్జి బాబు మాట్లాడుతూ కాఫీ కార్మికులు సమస్యలు నవంబర్ 1తేది లోపు, యాజమాన్యం పరిష్కారం చేయకపోతే సమ్మెకు, వెళ్ళటం తప్పదు అని అన్నారు.అందుకు, కాఫీ యాజమాన్యం తక్షణమే కార్మిక నాయకులు తో చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్ల ను, పరిష్కారం చేయాలని, కోరారు.రాజారావు,రాజు, సిఐటియు మండలం కార్యదర్శి గడుతూరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

సురక్షితమైన వాతావరణంలో దీపావళి జరుపుకోవాలి

కాకినాడ, అక్టోబర్24(నిజం చెపుతాం ప్రతినిధి):

దీపావళి పండుగ సందర్భంగా ఎటువంటి ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకుండా సురక్షితమైన వాతావరణంలో దీపావళి జరుపుకునేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను కోరారు. గురువారం కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, అదనపు ఎస్పీ ఎంజేవీ.భాస్కర రావులతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఈ నెల అక్టోబర్ 31న జరుపుకోనున్న దీపావళి పండుగ ఏర్పాట్ల పర్యవేక్షణపై అన్ని మున్సిపాలిటీ కమిషనర్లు, అన్ని మండలాల తహశీల్దార్లు ఎంపీడీవోలతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు.సమావేశంలో జెడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి వి.సుబ్బారావుబీ డీఎం అండ్ హెచ్వో డా జే.నరసింహ నాయక్, డీపీవో వి.రవికుమార్బీ ఎంహెచ్వో డా.పృథ్వీచరణ్, పోలీస్, కార్మిక, కమర్షియల్ టాక్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విపత్తు నిర్వహణ తదితర శాఖల అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవో ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో ఘాటీ రహదారి గుంతలు కప్పడం జరిగిందని పత్రిక ప్రకటన ఇచ్చుకోవడంలో నిజం లేదు

మెప్పుకోసం ప్రకటన ఇచ్చుకుంటున్న సర్పంచులు

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 24 అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలానికి సంబంధించిన వంచుల జర్రెల మొండిగడ్డ పంచాయితీ సర్పంచులు మా సొంత నిధులతో ఈ ఘాటీ రహదారి గుంతలు కప్పడం జరిగిందని పేపర్ ప్రకటనలు పేర్కొన్నారు ఇది వాస్తవం కాదని జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి పేర్కొన్నారులి మోటార్ ఫీల్డ్ యూనియన్ వాళ్ళ దగ్గర 100 రూపాయలు పైబడి వసూలు చేసినట్టు మోటార్ ఫీల్డ్ యూనియన్ మరియు ద్విచక్ర వాహనము దారులు తెలియజేశారని వివరించారు వాహనదారుల నుంచి డబ్బులను వసూలు చేసి మా సొంత నిధులతో రహదారి గుంతలు పూడ్చమని చెప్పటం సరైనది పద్ధతి కాదని అన్నారు పేపర్ ప్రకటలను చూసి మోటార్ ఫీల్డ్ వాహనదారులు బాధపడుతున్నారని అన్నారు సొంత నిధులతో గుంతలు పూడిసేటప్పుడు మా దగ్గర ఎందుకు డబ్బులు వసూలు చేశారని ఆటో యూనియన్ అంటున్నారని తెలిపారు అలాగే పేపర్ ప్రకటనలు చేస్తూ ప్రజలకు ఆకట్టుకోవడమే వారి యొక్క లక్ష్యమని మూడు పంచాయితీల సర్పంచులు కలిసి పని చేస్తే ఈ 15 మీటర్ల దూరంలో ఉన్న గుంతలను పుడ్చటం పెద్ద సమస్య కాదని అన్నారు గత ప్రభుత్వంలో కనీసం బల్బులు బ్లీచింగ్లు కూడా కొనుక్కోలేని దీన పరిస్థితిలో ఉన్న మీలాంటి సర్పంచులందరికీ కనీసం టీ,ఖర్చులకు కూడా నోచుకోలేని మీలాంటి సర్పంచులకు పక్కన పెట్టిన మీ వైసీపీ ప్రభుత్వం హయంలో మీ సర్పంచులు అందరూ కలిసి, అప్పుడు సొంత నిధులతో ఇలాంటి కార్యక్రమలు చేసి ఉంటే చాలా ఆనందం పడేవాళ్ళం కానీ ఈ మంచి ప్రభుత్వం సమకూరుస్తున్న నిధులతో నాలుగేళ్లు లేని అంగు అర్భటలు ఇలాంటి మెప్పు కార్యక్రమాలు చేయటం సిగ్గు చేటు చర్య మా కూటమి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి మా పంచాయితీ సమస్యలను ఎలా పరిష్కారం చేసుకోవాలో మాకు తెలుసు కాబట్టి మీరు ఇలాంటి డ్రామా కార్యక్రమాలు ఆపండి మిమ్మల్ని నమ్మి మరొకసారి మోసపోవటానికి మా గ్రామ ప్రజలు సిద్ధంగా లేరు.. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తురు విస్ణుమూర్తి, జనసేన నాయకులు గుండ్ల,రఘువంశి, వనపల ఈశ్వరరావు అరడ కోటేశ్వరరావు ,టిడిపి నాయకులు బి రాజుబాబు ఎ కొండబాబు,టిడిపి నాయకులు పి బాబురావు ఎల్ మచ్చరాజు గణేష్ బిజెపి నాయకులు కే రామచందర్రావు బి సత్తిబాబు ద్విచక్ర వాహనదారులు మరియు ఆటో యూనియన్ సిబ్బంది రీమల బుజ్జిబాబు బాలకృష్ణ చిన్నారావు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

దోసపాటి హేమంత్ పుట్టినరోజు సందర్భంగా 15 కుర్చీల వితరణ

- దోసపాటి ధర్మారావు-స్వర్ణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సత్యనారాయణ అక్టోబర్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు మండలానికి చెందిన శివ సాయి బాలాజీ సూపర్ మార్కెట్ యజమాని దోసపాటి ధర్మారావు- స్వర్ణ మనువడు దోసపాటి హేమంత్ పుట్టినరోజు సంధర్భంగా కుంకుడు చెట్ల గుంపు అంగన్వాడీ కేంద్రానికి రూ. 3300 విలువైన 15 పిల్లల కుర్చీలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ కేంద్ర సభ్యురాలు సుమ మాట్లాడుతూ.. తమ విజ్ఞప్తిని విని వారి మనువడు హేమంత్ పుట్టినరోజు సంధర్భంగా చిన్నారులకు కుర్చీలు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోసపాటి నరేందర్, మౌనిక చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గాండ్ల సురేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

ద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అక్టోబర్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్నూరు కాపు సంగం మండల కార్యదర్శి గాండ్ల సురేష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళా నాయకులు, మున్నూరుకాపు సంఘం నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- యువత గంజాయికి బానిస కావద్దు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 24(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ ప్రాంతంలోని శేషగిరి నగర్ లో మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, కమ్యూనిటీ కాంటాక్ట్ అంటే ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేసేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ పేరుతో ప్రజలకు పోలీస్ దగ్గరగా ఉండడమేనని ఆయన అన్నారు. ప్రజలను భయపెట్టేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశం కాదని ఆయన అన్నారు.అసాంఘిక కార్యకలాపాలు,గంజాయి లాంటి నిషేధిత వస్తువులను కనుగొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మధ్యకాలంలో యువత గంజాయికి బానిసలు అవుతూ అనేక కుటుంబాలు బజారున పడుతున్నాయని,చదువుకునే విద్యార్థులే ప్రధానంగా గంజాయికి బానిసలుగా మారి అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు.యువత గంజాయికి బానిస కాకూడదని ఆయన తెలిపారు.గంజాయి,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.సైబర్ క్రైమ్ పట్ల మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ పరిసర ప్రాంతాల్లో నిషేధిత గంజాయి అమ్మిన ఎవరైనా సేవించిన పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.శేషగిరి నగర్ గ్రామంలో పోలీస్ బృందాలుగా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేని 37 ద్విచక్ర వాహనాలు రెండు ఆటోలు ఒక కారు సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్,ఎస్సై మేడ ప్రసాద్,ఈ బయ్యారం ఎస్సై రాజ్కుమార్,అశ్వాపురం ఎస్సై తిరుపతి, రాహుఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాల వద్ద రక్షణ చర్యలు పటిష్టంగా ఉండాలి

- మణుగూరు, డిస్పి రవీందర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 24(నిజం చెబుతాం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేయబోయే బాణాసంచా దుకాణాల వద్ద పటిష్ట రక్షణ చర్యలు ఉండాలని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సూచించారు. మణుగూరు డిఎస్పి కార్యాలయంలో బాణాసంచా దుకాణదారులతో డిఎస్పి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ దుకాణాల వద్ద ఫైర్ ఇంజన్ తో పాటు వైద్య సదుపాయం ప్రతి దుకాణం వద్ద ఫైర్ ఎక్జిస్టర్స్ ఇంకా ప్రతి దుకాణం వద్ద నీటిని బ్రహ్మల ద్వారా ఏర్పాటు చేసుకొని జాగ్రత్తలు వహించాలని సూచించారు. దుకాణాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దుకాణదారులు జాగ్రత్తలు పాటిస్తూ అదేవిధంగా వ్యాపారాలు నిబంధనలకు అనుగుణంగా బాణాసంచా విక్రయించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి వ్యాపారస్తులు లైసెన్స్ ను కలిగి ఉండాలన్నారు.

సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ (పి ఎల్ ఆర్ ఎస్) చెల్లింపు

- బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- గత ఏడాది కన్నా ఇది రూ. 50 కోట్లు అధికం
- ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు
- మధ్యాహ్నం కల్లా కార్మికుల ఖాతాల్లో బోనస్ జమ
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 24 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి భవన్దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను నేడు (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది.జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలిచ్చారు.ఈ నెలలో దీపావళి బోనస్ తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు :కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,750లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ పర్సనల్ మరియు ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- యువత గంజాయికి బానిస కావద్దు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: అక్టోబర్ 24(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ ప్రాంతంలోని శేషగిరి నగర్ లో మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ తనిఖీలు విస్తృతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, కమ్యూనిటీ కాంటాక్ట్ అంటే ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేసేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ పేరుతో ప్రజలకు పోలీస్ దగ్గరగా ఉండడమేనని ఆయన అన్నారు. ప్రజలను భయపెట్టేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశం కాదని ఆయన అన్నారు.అసాంఘిక కార్యకలాపాలు,గంజాయి లాంటి నిషేధిత వస్తువులను కనుగొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మధ్యకాలంలో యువత గంజాయికి బానిసలు అవుతూ అనేక కుటుంబాలు బజారున పడుతున్నాయని,చదువుకునే విద్యార్థులే ప్రధానంగా గంజాయికి బానిసలుగా మారి అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు.యువత గంజాయికి బానిస కాకూడదని ఆయన తెలిపారు.గంజాయి,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.సైబర్ క్రైమ్ పట్ల మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ పరిసర ప్రాంతాల్లో నిషేధిత గంజాయి అమ్మిన ఎవరైనా సేవించిన పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.శేషగిరి నగర్ గ్రామంలో పోలీస్ బృందాలుగా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేని 37 ద్విచక్ర వాహనాలు రెండు ఆటోలు ఒక కారు సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్,ఎస్సై మేడ ప్రసాద్,ఈ బయ్యారం ఎస్సై రాజ్కుమార్,అశ్వాపురం ఎస్సై తిరుపతి, రాహుఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు యూనివర్సిటీ లో నూతన హాస్టల్ భవనాలను నిర్మించి,సమస్యలను పరిష్కరించండి

- కురువ పల్లయ్య. బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 24 (నిజం చెపుతాం)వీసీ కి వినతిపత్రం అందజేసిన పీయు ఇంచార్జి, జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,పాలమూరు యూనివర్సిటీ నూతన ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ప్రో.జీ.ఎన్. శ్రీనివాస్ ని జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్వి కో-ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య,బీఆర్ఎస్వి పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గడ్డం భరత్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పుష్పగుచ్చంతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ..గద్వాల జిల్లాలోని పిజి సెంటర్లో నూతన అకాడమిక్ భవనం మరియు పరిపాలన భవనాలను త్వరగా పూర్తిచేసి ప్రారంభించాలి. విద్యార్థులు ఎక్కువగా రావడం వలన తరగతి గదులు సరిపోవడం లేదు బోధనకు ఇబ్బందులు అవుతున్నాయి. అలాగే సైన్స్ కోర్సులు ఆర్గానిక్ కెమిస్ట్రీ,బయో కెమిస్ట్రీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్, మాథ్స్ మరియు ఏమే పొలిటికల్ సైన్స్,హిస్టరీ, ఎకనామిక్స్, ఎమ్మెస్ డబ్ల్యూ, జియాలజీ లను ప్రవేశపెట్టాలి అని తెలిపారు.అలాగే కొల్లాపూర్, వనపర్తి పీజీ సెంటర్ లలో పూర్తిగా మౌలిక సదుపాయాలు కల్పించాలి.యూనివర్సిటీ మెయిన్ క్యాంపస్ లో నూతన కోర్స్ లు అయినా హిస్టరీ,జర్నలిజం,లైబ్రరీ ఇన్ సైన్స్ తదితర కోర్సులను ప్రవేశపెట్టాలని కోరారు.బాలికలకు సంబంధించిన నూతన హాస్టల్ పనులు పూర్తి చేసి ఓపెన్ చేయాలి.స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ కు విద్యార్థులు ఫీజును చెల్లించినప్పటికీ యూనివర్సిటీ అధికారులు కనీస సౌకర్యాలను కల్పించడం లేదు.తక్షణమే యూనివర్సిటీలో మరియు అన్ని పీజీ సెంటర్లలో మౌలిక వసతులు కల్పించాలి.అదేవిధంగా అన్ని పీజీ సెంటర్లలో నాన్ టీచర్ స్టాఫ్ ని రిక్రూట్మెంట్ చేయాలి అని తెలిపారు.పీజీ సెంటర్లలో సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులగా మార్చాలి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు రామకృష్ణ, మహేష్, వెంకటేష్, శీను,తదితరులు పాల్గొన్నారు

29న జరిగే రైతు సదస్సు విజయవంతం చేద్దాం

గోపాల్పేట మండల రిపోర్టర్ అక్టోబర్ 24 (నిజం చెబుదాం) గోపాల్ పేట మండల రైతాంగ ప్రజా నిరసన సదస్సు సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షులు బి.బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశములో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలు ఇచ్చి రైతులను నట్టేట ముంచారు అని మిగతా వర్గాలకు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయడం లేదని ప్రజలు చాలా ఆగ్రహంగా ఉన్నారు అని అన్నారు.ప్రధాన ప్రతిపక్షంగా మాజీ మంత్రివర్యులు గౌరవ నిరంజన్ రెడ్డి గారి ఆధ్వర్యములో రాష్ట్రములోనే మొట్టమొదటగా ప్రజల తరపున పోరాడడానికి మాజీ మంత్రివర్యులు టి.హరీష్ రావు గారు ముఖ్య అతిథిగా వనపర్తిలో రైతాంగ ప్రజా నిరసన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల కమిటీ ప్రతి గ్రామాన్ని సందర్శించి రైతులను ప్రజలను సన్నద్ధం చేసి సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కురుమూర్తి యాదవ్,తిరుపతయ్య యాదవ్,చంద్రశేఖర్ ,మతీన్,మణ్యా నాయక్,వడ్డే.గోపాల్, గాజుల శ్రీనివాసులు మాజీ సర్పంచ్ శ్రీనివసులు హార్య నాయక్,వడ్డేమాన్.రవి,నాగరాజు,కాశినాథ్,జహంగీర్,బాల్ రెడ్డి,వేంకటేశ్వర రావు,గిరి వడ్డేమాన్ రవి కాసినత్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్న పిల్లల గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరం

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 24 (నిజం చెపుతాం)గుండె సమస్యలు ఉన్న చిన్న పిల్లల కోసం అక్టోబర్ 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఎన్.ఎం.డి.సీ లిమిటెడ్ వారి సౌజన్యంతో హృదయ ఫౌండేషన్, హైదారాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.వైద్య శిబిరంలో పిడియాట్రిక్ కార్డియాలజీ స్పెషలిస్ట్ లు అందుబాటులో ఉంటారని, 2డి ఎకో సేవలు సైతం పొందవచ్చని తెలిపారు.శిబిరానికి వచ్చే వారు పాత రిపోర్టులతో పాటు,తెల్ల రేషన్ కార్డు,ఆరోగ్య శ్రీ కార్డు విధిగా తెచ్చుకోవాలని సూచించారు.పూర్తి వివరాలకు 9154289381 నెంబర్ ను సంప్రదించవచ్చని సూచించారు.

మార్చాలలో ఘనంగా గ్యార్మి షరీఫ్ పండుగ

కల్వకుర్తి మండలం ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 24 (నిజం చెపుతాం):- కల్వకుర్తి మండలం పరిధిలోని మార్చాల గ్రామంలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో గ్యార్మి షరీఫ్ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కుల మత లకు అతీతంగా గ్యార్మీ పండుగ జరుపుకోవడం సంతోషకరమైన విషయం అని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేశం అల్వాల్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య, సునీత వెంకట్ రెడ్డి,జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ నిజాముద్దీన్, రైతు సమన్వయ మాజీ అధ్యక్షుడు తలసాని కృష్ణారెడ్డి, మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖజమైనోద్దీన్,తాజుద్దీన్, దస్తగిరి,నిజాం సర్కార్,జహంగీర్,ఖాదర్,షరీఫ్,మాజీ వార్డు సభ్యులు సుధాకర్ రెడ్డి,గౌసుద్దీన్,దున్న భాస్కర్, సిద్ధిఖీ,ఖాజా, ఆంజాద్ అలి, నామని రామకృష్ణ,రహీమ్,యాకూబ్,సలీం,భాస్కర్ రెడ్డి, అబ్జాల్,జహంగీర్, జామల్,మహబూబ్,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

దీగ్రస్ నియోజకవర్గ పరిణామాలపై రాజకీయ నాయకులతో సమావేశం

- ఎమ్మెల్యే మెగా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 24 (నిజం చెపుతాం)మహారాష్ట్ర రాష్ట్రంలోని దీగ్రస్ నియోజకవర్గంలో జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల ప్రక్రియపై, అక్కడి రాజకీయ పరిస్థితులపై గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమాలోచనలు చేశారు.దీగ్రస్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా ఎంపికైన ఆయన గత రెండు రోజులుగా నియోజకవర్గ రాజకీయాలపై ఆరా తీస్తు పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు మాణిక్ రావు ఠాక్రే కుమారుడు రాహుల్ ఠాక్రె శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు.అనంతరం,ధార్వా నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో ఎన్,ఎస్,యు ఐ అధ్యక్షులతో సమావేశమయ్యారు.రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం

రామగుండం అక్టోబర్ 24, (నిజం చెపుతా%శీ%) గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. పాలకుర్తి మండలం 13 గ్రామ అధ్యక్షులతో పాటు, నాయకులతో కలిపి,ముఖ్య నాయకుల సమావేశం లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ పాల్గొన్నారు.పాలకుర్తి మండల లో ప్రతి గ్రామంలో నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.పాలకుర్తి మండలం లో పాలకుర్తి మండల అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ తొ పాటు,13 గ్రా గ్రామంలో.. ఎలకలపల్లి గేట్, ఎలకలపల్లి, గుండ్రుపల్లి,గుడిపల్లి, పాలకుర్తి, తక్కలపల్లి,కొత్తపల్లి, బసంత నగర్, రామారావుపల్లి,జయ్యారం,కుక్కల గూడూరు,పలు గ్రామాలలో సమస్యలను గత పాలకుల నిర్లక్ష్యం చేయడం వలన,స్థానిక విధి దీపాలు తొ పాటు, అనేక సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ.. వదిలేశారు. ఇక ఎవరు కూడా అధైర్య పడవద్దు. పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కారం చేస్తాం.గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండల 13 గ్రామాల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. ఆయన నాయకులతో మాట్లాడుతూ...ప్రజా పాలనలో భాగంగా స్థానిక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సహకరించాలని, స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. ఏలాంటి సమస్య ఉన్న పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తాం అన్నారు.ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం,ప్రజల ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరుతున్న అనే విషయం తెలుసుకోవడం జరిగింది.అదేవిధంగా గత ప్రభుత్వం రామగుండం నియోజకవర్గం బొంద లగడ్డగా మార్చడం జరిగింది.కానీ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం,ప్రజల ప్రభుత్వం ఎలాంటి సమస్య ఉన్న, మా దృష్టికి తీసుకురావలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు దీక్ష శిబిరాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

గూడూరు ప్రతినిధి అక్టోబర్ 24 (నిజం చెబుతాం) గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని రెండో రోజు. ఉపవాస దీక్షనుగూడూరు మండల బిఆర్ఎస్ నాయకులునందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ. ఆరే వీరన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్ సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ గూడూరు టౌను పార్టీ అధ్యక్షులు చీదురు వెంకన్న మండల ఉపాధ్యక్షులు కోడి రవికాయితోజు దేవేంద్ర చారి గూడూరు టౌన్ మాజీ అధ్యక్షులు ఎదునూరు వెంకన్న పొనుగోడు మాజీ సర్పంచ్ ముదురు బిక్షపతిపిఎసిఎస్ డైరెక్టర్ ఎడ్ల రమేష్ మండల నాయకులు బెజ్జం రమేష్ బత్తుల యాదగిరి. టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కురవిలో ఉచిత మెగా వైద్య శిబిరానికి అనుహ్యస్పందన

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్, 24: మహబూబాబాద్ జిల్లా కురవి మండలకేంద్రంలో ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మహబూబాబాద్,లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి అనుహ్యస్పందన లభించింది.ఈ..వైద్యశిబిరంలో ప్రముఖ గుండెవైద్యనిపుణులు డాక్టర్ బి.అశోక్ కుమార్,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి.దీప్తి పాల్గొని 140మందికి బిపి,షుగర్,ఈసిజి పరీక్షలు నిర్వహించారు.వైద్యశిబిరానికి హాజరయిన వారందరికి ఉచితంగా మందులను కూడా అందజేశారు.మహబూబాబాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ళ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ..ఉచిత మేగావైద్యశిభిరంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రవిచంద్రారెడ్డి,అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ అనుమాల వెంకటేశ్వర్లు,సెక్రటరీ చాడా అశోక్ రెడ్డి, కోశాధికారి సిద్దార్థ్,లయన్స్ క్లబ్ సభ్యులు కరుణాకర్ రెడ్డి,టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్,స్థానిక ప్రముఖులు నూతక్కి నరసింహారావు,వద్దుల సురేందర్ రెడ్డి,మేక దామోదర్ రెడ్డి,సంగెం భరత్,డాక్టర్ ఆర్ శ్రీనివాస్,దుద్దెల వినోద్, సంగెం హర్షిత్,శ్రీనివాస్,ఆమెడ మల్లిఖార్జున్, దైదభద్రయ్య,కిన్నెర మల్లయ్య,మిర్యాల లచ్చయ్య,గంగరబోయిన రఘు,పిడమర్తి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అమెరికా వారి ఆరిక సహాయంతో శారద కి వీల్ చైర్ అందజేత

- తన వరుస సేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఇన్ఫ్లూగ్రమ్ రఘు.

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,24: తిరుమయలపాలెం మండలం పాతర్లపాడు గ్రామ శివారు గొల్ తండా గ్రామానికి చెందిన, బానోతు మంగిత్య కమల దంపతులకు కూతురు బానోత్ శారద అనే యువతి కి తన పుట్టకలోనే కాళ్ళు చేతులు పడిపోయి బాధ పడుతున్న అనేక వైద్యులను కాడికి తీసుకువెళ్లి ఎన్నో ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయింది.,రోజు రోజుకి బిడ్డ వయసు పెరిగి కాలకృత్యాలు తీర్చుకోవడం కూడా ఇబ్బందిగా మారిన పరిస్థితిలో ఆర్థిక పరిస్తితి బాగాలేక ఇబ్బంది పడుతున్నట్లు గ్రామ ప్రజలు రఘుకు సమాచారం ఇవ్వడంతో,మానవతా దక్పథంతో ఆలోచించి తన ఫాలోవర్ అమెరికాలో ఉండే ప్రశాంతి అనే దాత సహకారంతో యువతికి వీల్ చైర్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యకన్న,సురేష్,అనిల్,సంతోష్,బండారి కార్తీక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలు తీర్చడమే నా లక్ష్యం అందుకే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం తెచ్చాం:ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

రామగుండం అక్టోబర్ 24 (నిజం చెపుతాం)రామగుండంకు పూర్వ వైభవం తీసుకొస్తా... ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రామగుండం నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక రిజిస్ట్రేషన్ కార్యాలయం ఈరోజుతో నెరవేరిందని,ఎమ్మెల్యే అన్నారు.బుధవారం రామగుండం పట్టణం రైల్వే స్టేషన్ ఏరియా పాత ఎంపీపీ కార్యాలయ భవనంలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రారంభించి.. మాట్లాడారు.రామగుండం కార్పొరేషన్ పల్లెలోని ప్రజలు వారి కమర్షియల్ భూములు ఇతర అవసరాల కోసం పెద్దపల్లికి వెళ్లాల్సి వచ్చేదని,ఇకనుంచి ఈ కార్యాలయంలోనే ఎలాంటి శ్రమ లేకుండా వారి పనులు పూర్తవుతాయని క్రయ, విక్రయ భూములకు ఈ కార్యాలయం కేంద్ర బిందువుగా ఉంటుందని,ఎమ్మెల్యే అన్నారు. రామగుండం పట్టణంలోనే నైజాం సర్కార్ లో కార్యాలయం ఈ ప్రాంతంలో ఉండేదని, తదనంతరం ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యలయాలు పనిచేసేయనిగత కొంతకాలంగా మండల వ్యవస్థ ఫలితంగా,పాలకుర్తి మండలాలు రావడంతో ఎంపీడీవో కార్యాలయాలు మరుగున పడ్డాయని గుర్తు చేశారు. తిరిగి సబ్ రిజిస్టర్ కార్యాలయం పాత ఎంపీడీవో కార్యాలయంలో ప్రారంభించడంతో పూర్వ వైభవం సంతరించుకోబోతుందని,అందుకు సంతోషంగా ఉందనిఎమ్మెల్యే అన్నారు. రామగుండంలో 800 సామర్థ్యం గల నూతన విద్యుత్ ప్లాంట్ తెస్తున్నామని,సంబంధించిన ప్రక్రియ దగ్గర పడిందని అన్నారు.రామగుండం నియోజవర్గంలోపట్టణాలు,పల్లెల్లో ప్రజలకు,ప్రజల అభివృద్ధితో పాటు వారి సమస్యల పరిష్కారంలో ప్రతీ నిత్యం శ్రమిస్తున్నామని, అన్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికతో పనిచేస్తున్నామని, అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు.రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే ముందు వరసలో ఉంచాలని ప్రయత్నిస్తున్నామని, శ్రమిస్తున్నామని అన్నారు.అయితే గతంలో రామగుండం నియోజవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ప్రజాప్రతినిధులు చేసింది ఏమీ లేకపోగా, కేవలం ఉనికి కోసం సోషల్ మీడియా ఇతర పద్ధతుల ద్వారా.. అసత్యం ప్రచారం చేస్తున్నారని వారికి రామగుండం నియోజకవర్గ ప్రజలే సరైన జవాబు చెప్పాలని,ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో .. డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్, రిజిస్ట్రేషన్ అండ్ సాంఫ్ఫ్ ఎం. రవికుమార్ జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, జిల్లా రిజిస్టర్ బి ప్రవీణ్ కుమార్,రామగుండం రిజిస్టర్ తిరుపతి నాయక్,మేయర్ అనిల్ కుమార్, కార్పొరేటర్లు, అధికారులు,కాంగ్రెస్ అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాలల మహాపాదయాత్రకు అధిక సంఖ్యలో తరలిరావాలి

- ఈనెల 25న మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలి.
- మాలమహానాడు మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న.

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,24ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం ఈనెల 25 భద్రాచలంలో ప్రారంభం కానున్న మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు కామిండ్ల వీరన్న పిలుపునిచ్చారు.ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు మాలల మహా పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో వీరన్న మాట్లాడుతూ..,ఈనెల 25 నుంచి డిసెంబర్ 1వరకు భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు జరుగు పాదయాత్రను మాలలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని, అలాగే పాదయాత్రలో భాగంగా వచ్చే నెల 2న ఎడ్జెర్ల కురవి, మహబూబాద్ లో జరుగు పాదయాత్రకు మండల మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వీరన్న కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల మాజీ కార్యదర్శి దబ్బేటి శంకర్,మండల సహాయ కార్యదర్శి కామెండ్ల ఆనందం,జిల్లా కార్యవర్గ సభ్యులు కలుగుర నాగరాజు,కొరవి గ్రామ కార్యదర్శి బూరుగుల కృష్ణ,గ్రామ అధ్యక్షులు బూరుగుల ఉపేందర్, మాల మహానాడు నాయకులు దెబ్బేటి నారాయణ,బేతమల్ల నారాయణ, బూరుగుల వీరభద్రం,గండమాల రాజు,గండమాల రోశయ్య,కామిండ్ల వీరన్న,గాజుల వీరన్న, కమటం నాగేశ్వరరావు,మాజీ మండల అధ్యక్షులు కొప్పుల శ్రీనివాస్,,బేతమల్ల సహాదేవ్,గండమాల వీరన్న,గాజుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతుల పొలంపాట కార్యక్రమం

- అధిక లోడు ఉన్నటువంటి ట్రాన్సామాలని మార్చుకోవాలి.
- రైతులు నాణ్యమైన సర్వీస్ వైర్ని వినియోగించాలి.
- డి.ఈ విజయ్.

కురవి, నిజంచెపుతాం,అక్టోబర్, 24:కురవి మండలం రామచంద్రపురం గ్రామంలోని రైతుల పొలం బాట కార్యక్రమాన్నిలో భాగంగా డి.ఈ విజయ్ ఆధ్వర్యంలో రైతువిద్యుత్ శాఖ రైతుల పొలంబాట అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అధిక లోడు ఉన్నటువంటి ట్రాన్సామాలని మార్చాలని మరియు ఎత్తుతక్కున పోలని బ్రోకెన్ పోలని మార్చాలని రైతులు నాణ్యమైన సర్వీస్ వైర్ని వినియోగించాలని,ఈ కార్యక్రమంలో డి.ఈ సూచించారు.మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కురవి లైన్మెన్ వెంకటేష్, మాజీ ఎంపిటిసి నరేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23,(నిజం న్యూస్)ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అందు కోసం డాక్టర్లు, సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీ ధర్ అన్నారు. బుధవారం జిల్లాలోని బయ్యారం ఆరోగ్య కేంద్రాన్ని ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డి యం యచ్ ఓ ల తో కలిసి ఆకస్మికంగా సందర్శించి అందుతున్న సేవలను అలాగే వివిధ కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది బయ్యారం పరిధిలో గృహ సందర్శన సమయంలో, ప్రజలకు ఆరోగ్య%శీ% పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించాలన్నారు. మాతా శిశు సంరక్షణ, ఎన్ సి డి టీబీ తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు.తెలిపినారు. ప్రతిరోజు సబ్ సెంటర్ల నుండి అన్ని వ్యాధిగ్రస్తుల వివరాలను పోర్టల్ లో ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ నమోదు చేయాలని తెలిపారు.ఎవరైనా తమ విధులను నిర్లక్ష్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ , డాక్టర్ ప్రమీల రావు, పి ఓ ఎం హెచ్ ఎం, డాక్టర్ సారంగము, వైద్యాధికారి డాక్టర్ సాగర్ డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ , సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, పల్లె దవాఖాన వైద్య అధికారులు, యం యల్ యచ్ పి లు సూపర్ వైజర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి తోటి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 24(నిజం చెపుతాము) నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామ ఆదివాసి తోటి సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని 24 - 10 - 2024 రోజున గ్రామంలో ఎన్నుకోవడం జరిగింది . గౌరవ అధ్యక్షులుగా సోమ సారయ్య , షడ్మకి గోవిందు , ముఖ్య సలహాదారులుగా ఆకుల వీరస్వామి , అధ్యక్షులుగా ఆకుల కుమారస్వామి , ప్రధాన కార్యదర్శిగా గుర్రం రవి , కోశాధికారిగా ఆకుల ప్రశాంత్ , ఆకుల యాదగిరి , ప్రచార కార్యదర్శిగా ఆకుల రాజశేఖర్ , కార్యవర్గ సభ్యులుగా సోమ రవి , ఆకుల వెంకటస్వామి , ఆకుల రాజేందర్ , ఆకుల శ్రీకాంత్ ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా కమిటీ కార్యవర్గ నాయకులు మాట్లాడుతూ పోరాడుతామన్నారు .

మండలంలో గ్రామీణాభీవృద్ధి లైవిలివుడ్ కేంద్ర బృందం పర్యటన

చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 24(నిజం చెపుతాము) చెన్నారావుపేట మండలంలో ఎల్లయ్య గూడెం, లింగాపురం గ్రామాలలో కేంద్ర గ్రామీణాభివృద్ధి లైవ్లివుడ్ మానిటరింగ్ టీం సుబ్రహ్మణ్యంరెడ్డి జయప్రకాష్ లు పర్యటించి, ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో ఏ విధంగా వినియోగించుకుంటున్నారో గ్రామ సంఘం మహిళలను, లబ్ధిదారులను, అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మొదటగా ఎల్లయ్యగూడెం, రెండవ గ్రామం లింగాపురం లో పర్యటించిన టీం సభ్యులు మహిళా సంఘాల ద్వారా జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పొందుతున్న వివిధ పథకాలను అడిగి తెలుసుకోవడం జరిగింది, బ్యాంకుల ద్వారా అందుతున్న సేవలు, బీమా సేవలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలు లబ్ధి పొందిన సభ్యులచే ముచ్చటించడం జరిగినది, కేంద్ర టీం సభ్యులు సుబ్రహ్మణ్య రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల పనితీరు ,వారు ఆర్థికంగా ఎదిగిన తీరు, ప్రశంసనీయమని, మానవియ కోణంలో ఒకరి కోసం అందరూ సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని, తెలిపారు, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పూర్తిస్థాయిలో సాధించడంలో ,సంగాల మహిళలు క్రియాశీలకంగా పనిచేసారని కొనియాడారు, గ్రామంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టిన ఏవెన్యూ ప్లాంటేషన్, ఎమ్ఐ ట్యాంక్ బండ్ కార్యక్రమాలు, ఎస్సారెస్పీ కెనాల్, ఆయిల్ ఫామ్, మొదలగునవి ఫీల్డ్ విజిట్ చేసి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రశంసించారు,రెండు గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాలను ఉద్దేశించి చెన్నారావుపేట మహిళలు ఆర్థిక అభివృద్ధిలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవడంలో, చురుకైన పాత్ర పోషిస్తున్నారని అభినందించారు, మహిళలు మానవీయ కోణంలో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని, అధికార బృందం ఉపాధి హామీ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సిబ్బంది మంచి సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు మీ టీం సాధించాలని కేంద్ర టీం సభ్యులు సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీమతి శ్రీవాణి డిఆర్డిఓ కార్యాలయం నుండి లైసెనింగ్ పర్సన్ సుధాకర్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, ఏపీవో అరుణ, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీలత సుజాత మంజుల కట్టయ్య, ఉపాధి హామీ సిబ్బంది సురేందర్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు వివోఏలు రెండు గ్రామాలలో గ్రామాట్కక్య సంఘం అధ్యక్షులు మహిళా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

లీడ్ గ్రంథాలయాన్ని సందర్శించిన ప్రముఖ సాహితీవేత్త, విద్యావేత్త మణికొండ వేద కుమార్

నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 24(నిజం చెపుతాము) తెలుగు రాష్ట్రాల్లో ఎంతో పేరు గడించిన ప్రముఖ విద్యావేత్త, సాహితీవేత్త, 'బాల చెలిమి' మరియు 'దక్కన్' పత్రికల ప్రధాన సంపాదకులు, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్, హైదరాబాద్ లోని ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల అధినేత మణికొండ వేదకుమార్ నర్సంపేటలోని లీడ్ గ్రంథాలయాన్ని సందర్శించారు. వేద కుమార్ సందర్శించిన బృందంలో హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కే.పీ. రావు మరియు ఆర్కియాలజిస్ట్ రాంరాజ్ ఉన్నారు. ఈ సందర్భంగా వేద కుమార్ మాట్లాడుతూ లీడ్ గ్రంథాలయము ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎందరికో స్ఫూర్తినిస్తున్నదని, కాసుల రవికుమార్ మరియు శోభారాణి దంపతుల కృషి అనిర్వచనీయమని అన్నారు.లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో నర్సంపేట ప్రాంతంలో 'బాల చెలిమి' గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ దంపతులు చేస్తున్న కృషికి తగిన గుర్తింపు రావాలని కోరారు. మారుమూల గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కొనసాగుతున్న వీరికి తమ పూర్తి సహకారం ఉంటుందని, తమవంతుగా పుస్తకాలను అందిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మరియు శోభారాణి దంపతులిద్దరినీ వారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజ్డమ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జావేద్, ఉపాధ్యాయులు రఘుపతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లంబాడ హక్కుల జిల్లా ప్రధాన కార్యదర్శి గా అభిరామ్

బయ్యారం:అక్టోబర్. 24.(నిజం చెపుతాం) సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం జరిగినటువంటి లంబాడీ హక్కుల పోరాట సమితి నంగరభేరి రాష్ట్ర అధ్యక్షుడు మూడవత్ రాంబల్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు బయ్యారం మండల లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు అభిరామ్ గురువారం తెలిపారు. ఈసందర్భంగా నూతనంగా మహబూబాబాద్ జిల్లా కమిటిని జిల్లా అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో మానుకోట జిల్లా అధ్యక్షులుగా ఆంగోత్ చందూలాల్ నాయక్ మానుకోట జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి నంగారాబేరి ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ అభిరామ్ నాయక్ ను నియమించడం జరిగిందని తెలిపారు. నియమకాన్ని , సహకరించిన వారికి కొట్య నాయక్,జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్ కు , వెంకట్ నాయక్ కు సీనియర్ నాయకులు బనోత్ రాము నాయక్ , బోడ లక్ష్మణ్ లంబాడి హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

కేసముద్రం రైల్వే స్టేషన్ లో గతంలో హాల్టింగ్ ఉన్న ఎక్స్ప్రెస్ ల హాల్టింగులను పునరుద్ధరించాలి

- మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయ క్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24,(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో పలు రైళ్ల హాల్టింగ్లను, ఇజ్జత్ పాస్ పునరుద్ధరణ చేయాల నీ మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్,సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఎంపీలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సౌత్ సెంట్రల్ రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో గురువారం కీలకసమావేశంజరిగింది.ఈసమావేశంలో,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , రైల్వేశాఖ అధికారులుపాల్గొన్నారు.కేసముద్రం రైల్వే స్టేషన్లో గతంలో హాల్టింగ్ కలిగి ఉండే బీదర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్,పద్మావతి ఎక్స్ప్రెస్ (అప్),కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్,సాయినగర్ షిర్డీ,సాయినగర్ షిర్డీ వీక్లీ ఎక్స్ప్రెస్లనుపునరుద్ధరించాలని కోరారు.అదే విధంగా ముఖ్యంగా ఆ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగునంగా నాగర్ సోల్ ఎక్స్ ప్రెస్,ఇంటర్సిటీ ఎక్స్ ప్రెస్ ఈ రెండు రైళ్లు కేసముద్రంలో హాల్టింగ్ ఇప్పిస్తే హైదరాబాద్ కు వెళ్లే ప్రయాణీలకు సౌకర్యంగా ఉంటుంది అని అన్నారు.రద్దు చేసిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరణ చేయాలని కోరారు.కేసముద్రం స్టేషన్ పరిధిలో అండర్ బ్రిడ్జి త్వరగా మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు.తాళ్ల పూసపల్లి వద్ద గేట్ నెంబర్ 79 ఎస్ నెంబర్ 428/10-12 వద్దా అండర్ పాస్ బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలనితెలిపారు.కేసముద్రం మండలం లో తాము ప్రతిపాదించిన అంశాలను పరిగణలోకి తీసుకోవాలని అధికారులకుసూచించారు.వారితో పాటు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైర్మన్గంటసంజీవరెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బోడ విక్కిరామచందర్,తదితరులు ఉన్నారు.

డీటిఓ భద్రు నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయక్

బయ్యారం:అక్టోబర్. 24..(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా డిటిఓ గా భద్రు నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో మహబూబాబాద్ జిల్లాలోనే విధులు నిర్వహించి బదిలీ పై జగిత్యాల వెళ్లిన భద్రునాయక్, జగిత్యాల నుండి మహబూబాబాద్ జిల్లా కు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా అయన ను మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ముగిసిన విపిఎల్ టోర్నమెంట్

తొర్రూర్ అక్టోబర్ 24 (నిజం న్యూస్) వెలికట్ట గ్రామంలో ఈ రోజు క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసాయి. ఫైనల్ మ్యాచ్ లో వరంగల్ టీం దరదపల్లి టీం మీద గెలిచి మొదటి ప్రైజ్ 30,000 గెలుచుకుంది. ద్వితీయ 20,000 ధరడేపల్లి టీం, తృతీయ డిసి తండా టీం 10,000 గెలుచుకున్నారు. ఈ కార్యక్రమం లో దాతలు బత్తుల యాకయ్య , మాలోతు సునీత రాజేందర్ . అభ్యాస్ స్కూల్ నరేష్ రెడ్డి , చిదిరాల నవీన్ , ఏషబోయిన వెంకన్న, దొడ్డా వినయ్, ఆబోతు మహేష్, మోదుగుల మోహన్ రావు, మన్నెం సైదులు, బందు రాహుల్,బొమ్మెర నగేష్, కొమ్ము అజయ్,పొన్నం కొమురయ్య, నిర్వాహకులు పోసాని సంతోష్, కొమ్ము ప్రభాకర్, వీరమనేని రాజు,శ్రీపాద వంశీ, పోసాని అనిల్, కొమ్ము ప్రవీణ్, భోగ కిరణ్, తరుణ్, మురళి, గిరీష్, యోగేష్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో అలర్ట్

- తెలంగాణ, మహారాష్ట్ర, చతీష్ ఘడ్ సరిహద్దు జిల్లాల పోలీసులతో సమావేశం

రామగుండం అక్టోబర్ 24 (నిజం చెపుతాం)మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, తెలంగాణ,చతీష్ ఘడ్ పోలీసులు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులతో గడ్చిరోలి ఎస్పీ క్యాంపు ఆఫీస్ లో అంకిత్ గోయల్, ఐపీఎస్. డివై, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,గడ్చిరోలి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇట్టి సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజీ) అధ్యక్షత వహించి,రాబోయే ఎన్నికలకు దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి,ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరమవుతుందని ఎన్నికలను సజావుగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మెదట గా రామగుండం పోలీస్ కమీషనర్,ఆసిఫాబాద్ ఎస్పీ,భూపాలపల్లి ఎస్పీ, మంచిర్యాల డీసీపీ, ఎస్. వి. రాఘవేంద్ర రావు, ఎసిపి ఎస్ బి/ ఎన్ఐబి రామగుండం. రామగుండం కమీషనరేట్ ఆఫీస్ లో ఉన్న హెలిపాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి వెళ్లి సమావేశం కి హాజరయ్యారు.ఈ సందర్భంగా సమావేశం లో అధికారులు మాట్లాడుతూ... మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు,మూడు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలని,ఎన్ బి డబ్ల్యూ వారెంట్స్ ల విషయం లో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించుకోవాలని, మహారాష్ట్ర ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు.నేరాల కట్టడి,కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకుందామని కోరారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవా ల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించారు.అసెంబ్లీ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశంలో ఎం. శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి , కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం,అంకిత్ గోయల్ ఐపీఎస్ డిఐజి, గడ్చిరోలి, అజయ్ శర్మ డిఐజి ఆపరేషన్ సిఆర్పిఎఫ్, అజయ్ శర్మ డి ఐ జి ఆపరేషన్ సిఆర్పిఎఫ్, కళ్యాణ్ ఎలేసెల ఐపీఎస్ ఎస్పీ కన్నౌర్, వై.పి సింగ్ ఐపీఎస్ ఎస్పీ మొహాల మన్పూర్, నీలోత్పల్ ఐపీఎస్ ఎస్పీ గర్చిరోలి, నూరుల్ హసన్ ఐపీఎస్,ఎస్పీ భాంధ్ర, ముమ్మక్క సుదర్శన్ ఐపీఎస్ ఎస్పీ చంద్రాపూర్,గోరక్ బామరె ఐపీఎస్ ఎస్పీ గొండియా కిరణ్ కారే ఐపీఎస్ ఎస్పీ భూపాలపల్లి, శ్రీనివాసులు ఎస్పి ఆసిఫాబాద్. రాబిన్సన్ గురియా ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ నారాయణపూర్, దినేష్ సింహ ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ బీజాపూర్,ఏ

భాస్కర్ ఐపీఎస్ డిసిపి మంచిర్యాల,ఎం రమేష్ ఐపీఎస్ ఎడిషన్ ఎస్పి అడ్మిన్ గడ్చిరోలి,విశాల్ నాగార్గోజే డి.ఎస్.పి ఆపరేషన్ గడ్చిరోలి ,వి రాఘవేంద్రరావు ఏసిపి స్పెషల్ బ్రాంచ్ రామగుండం,రవీంద్ర భోసలే ఎస్డిపిఓ కురఖేడ,సూరజ్ జగతప్ ఎస్డిపిఓ,గడ్చిరోలి, జగదీష్ పాండే ఎస్డిపిఓ పెందరి,చైతన్యకాదం ఎస్డిపిఓ ఈటపల్లి, యోగేష్ రత్నాకర్ ఎస్ డి పి ఓ,హేడారి, అజయ్,కొకటే, ఎస్డిపిఓ అహిరి అమర్ మోహిత్,ఎస్డిపిఓ, భామ్రాగడ్,శశికాంత్ దసుర్ కర్ ఎస్డిపిఓ, జిమలగట్ట, సందీప్ నాయక్ ఎస్డిపిఓ సిరంచ,షేరెనిక్ లోదా ఐపిఎస్,అడిషనల్ ఎస్పీ అహెరి, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ:

తంగళ్లపల్లి, అక్టోబర్ 24, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం జిల్లెళ్ల, చిన్నలింగాపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులతో కలిసి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన నాయకులు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ మట్లాడుతూ కాంగ్రె స్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల కు అండగా నిలబడి ఉంటుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ గడపకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ సైనికుల్లా తమ కర్తవ్యమని అన్నారు. అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం రిలీఫఫండ్ నిలుస్తుందని వెల్లడి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తుందని, తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందనని, ప్రభుత్వం ఏర్పడిన10 నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్లో మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుందని అన్నారు. రైతుల పక్షాన కాంగ్రెస్ ఉంటుందని, రుణమాఫీతో మరో సారి నిరూపితమైందని పేర్కొన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కసిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ చెప్పుడు వరకేనని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలు రేవంత్ పాలనలో సాధ్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వాగ్ధానాలు కాగితాలకే పరిమితమయ్యాయని, వేల కోట్లు అప్పులు చేసి ఖజానాను కొల్లగొట్టారని మాట్లాడిన నాయకులు, తొమ్మిదిన్నర ఏండ్ల బిఆర్ఎస్ సమిష్టి కుటుంభ పాలనలో రాచరికపు, నియంతృత్వ పాలనా సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ తో పాటు మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ నేరల్లా నర్సింగ్ గౌడ్, డైరెక్టర్లు, గ్రామ శాఖా అధ్యక్షులు, మండల కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 24 (నిజం చెపుతాం యఘనపూర్ మండలము వసురాంతాండ ఉద్యమకారుడు బి.ఆర్.ఎస్ నాయకులు మాన్యానాయక్ ఇటీవల ప్రమాదానికి గురై చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,తండాకు వెళ్లి పరామర్శించారు.కుటుంబ సభ్యులను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ధైర్యంగా ఉండాలి అని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.నూతన గ్రామ పంచాయితీ ఏర్పాటు చేయడం పట్ల తాండవాసుల హర్షం. వసురాంతాండను నూతన గ్రామపంచాయతిగా ఏర్పాటు చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి కృష్ణానాయక్,రాళ్ళ కృష్ణయ్య,సామ్య నాయక్,రంగారెడ్డి, నందిమల్ల.అశోక్,బాల్ రెడ్డి,శరత్,ప్రతాప్,మాజీ సర్పంచ్ గౌడ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 24 (నిజం చెపుతాం)గురువారం నాగవరంలోని రైతువేదికలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పీపీసీ నిర్వాహకులకు సన్న రకం వరి ధాన్యం గుర్తించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ సారి ప్రభుత్వం సన్నాలకు రూ.500 బోనస్ కల్పిస్తున్న నేపథ్యంలో ధాన్యాన్ని గుర్తించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ గ్రేయిన్ కాలిబర్ మీటర్ ను తీసుకొని ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకోవాలని చెప్పారు.ఏదేనా సెంటర్ నుంచి తప్పుగా ధాన్యాన్ని లోడ్ చేసినట్లు తెలీతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసలైన సన్నాలు వేసిన రైతులు నష్టపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఏఈఓ లను సంప్రదించలన్నారు. వర్ష సమాచారంపై అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని పీపీసీ ఇంచార్జ్ లకు కలెక్టర్ ఆదేశించారు.రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీజిల్లా కేంద్రంలోని కేడిఆర్ నగర్ లో ఉన్న 16వ నంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.రేషన్ దుకాణం లో సరుకులకు సంబందించిన రిజిస్టర్లు, బయోమెట్రిక్ సమయానికి లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈవీఎం గోదాం సాధారణ తనిఖీ,ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోదాంలో కలెక్టర్ సాధారణ తనిఖీ చేశారు. ప్రతీనెల చేసే తనిఖీల్లో భాగంగా ఆయన రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు.సమావేశంలో పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్,డిసీఓ ప్రసాద రావు,డిసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్,ఆర్డివో పద్మావతి, తహసీల్దార్ రమేష్ రెడ్డి,ఏఈఓ లు, వ్యవసాయ శాఖ సిబ్బంది,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు,ఐకేపీ,పీఏసీఎస్, మెప్మా సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పై వినతిపత్రం అందజేసిన డీజేఎఫ్ జిల్లా కమిటీ

- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

రామగుండం అక్టోబర్ 24 ,(నిజం చెపుతాం)అక్రిడేషన్ తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ను వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు తప్పకుండా ఇండ్ల స్థలాలను అందజేస్తానని, ఒకవేళ ఎవరికైనా రానిపక్షంలో ప్రత్యేక కోటాలో ఒక సంవత్సరం స్థలాన్ని, ఇంకో సంవత్సరం అందుకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి కుమార్, ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు పోలు దాసరి రజిత, వైస్ ప్రెసిడెంట్ మాతంగి శివరాజ్, జాయింట్ సెక్రెటరీ మహంకాళి సంపత్, కార్యదర్శి పోతుల జాన్, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ శ్రీనివాస్,రామగుండం మండల అధ్యక్షుడు మామిడి స్వామి, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్,రామగుండం మండల ప్రధాన కార్యదర్శి జెషు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభం

- తొర్రూర్ అక్టోబర్ 24 (నిజం న్యూస్) భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పరిధిలో నమోదైన నిర్మాణ కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించాలని కార్మిక శాఖ నిర్ణయించింది.నేషనల్ అకాడమీ అఫ్ కన్స్ట్రక్షన్ జాతీయ నిర్మాణ రంగం సంస్థ ద్వారా భవన నిర్మాణ రంగ%శీ%లో పనిచేయుచున్న 18-45 సంవత్సరముల యువతి యువకులకు 15 రోజులు తాపీ మేస్త్రి,బిల్డింగ్ వర్క్ వృత్తిపరమైన నైపుణ్య అభివృద్ధి తరగతులను తొర్రూర్ రైతు వేదిక లో గురువారం శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.శిక్షణ సమయంలో ఉచితంగా మధ్యాహ్నం భోజన%శీ%, యూనిఫామ్, సిఫ్టీ హెల్మెట్ ఇవ్వబడును,స్టేషనరి నోట్ బుక్,బాల్ పెన్ బ్యాగు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.. స్టయిఫండ్ రోజుకు 300 రూపాయలు చొప్పున 15 రోజులకు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా 4500 రూపాయలు ఇవ్వబడును.శిక్షణ అనంతరం న్యాక్ స్కిల్ సర్టిఫికెట్ 80శాతం హాజరు ఉన్నవారికి ఇస్తారు..అభ్యర్థిని అభ్యర్థులు పూర్తి బయోడేటాతో జిరాక్స్ కాపీలు లేబర్ కార్డు,రేషన్ కార్డు,ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంటు 4పాస్ ఫోటోలు తీసుకొని న్యాక్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జ్ టి. వేణుగోపాల,కే.శ్రీనివాస్ 7013001819,9701016636 సంప్రదించాలని వారు కోరారు.

టిఎస్ యుటిఎఫ్ ఎల్లారెడ్డిపేట మండల నూతన కమిటీ ఎన్నిక

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 24(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎల్లారెడ్డిపేట మండల నూతన కమిటీని టి ఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆడెపు శివ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడిగా కోటగిరి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శిగా తుమ్మనపల్లి నరేష్,ఉపాధ్యక్షుడిగా పసుల సత్తయ్యమహిళ ఉపాధ్యక్షురాలిగా సుతారి పద్మ,కోశాధికారిగా అలువాల నవ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల పరిశీలకులు గుండమనేని మహేందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అధ్యక్షులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు.

నేషనల్ లెవెల్ ఓపెన్ యోగ ఛాంపియన్షిప్ జాతీయస్థాయిలో ఫస్ట్ ప్రైజ్ సాధించిన సోడెం నరేందర్ నాథ్

అక్టోబర్ 24 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూరుపాడు మండలం నేషనల్ లెవెల్ ఓపెన్ యోగ ఛాంపియన్ షిప్ లో జాతీయ స్థాయిలో ఫస్ట్ ప్రైజ్ సాధించిన సాయి ఎక్స్ లెంట్ విద్యార్థి సోడెం నరేందర్ నాథ్ భగవత్ జూరురుపాడ్ మండల కేంద్రం లోని పాపుకొల్లు రోడ్ సాయి ఎక్స్ లెంట్ విద్యార్థి అయినా సోడెం నరేందర్ నాథ్ భగవత్ 4వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆగష్టు 23, 24, 25 తేదీలలో జరిగిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో ప్రథమ బహుమతి సాధించడం జరిగింది బహుమతి ప్రధానోత్సవం అక్టోబర్ 21 న కొత్తగూడెం లోని శారదా విద్యాకుటీర్ నందు ఆర్గనైజర్ గుమలాపురం సత్య నారాయణ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సాయిఎక్స్ లెంట్ అకాడమిక్ డైరెక్టర్ అయినా గోలి వీరభద్రం మరియు సుజాత మరియు ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా గోలి వీరభద్రం మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత,ఆరోగ్య పరంగా మరియు శరీర ధృడత్వం ఉండాలి అంటే యోగ ఎంతో అవసరమని ప్రస్తుత రోజుల్లో విద్యార్థుల యొక్క జీవితం యంత్రికంగా కొనసాగుతుందని, పూర్వకాలంలో లాగా ఆటలు లేవని దానివల్ల చిన్నతనంలోనే ఆరోగ్య సమస్యలు వస్తున్నాయిఈ ఆరోగ్య సమస్యలను అధికమించాలంటే తప్పనిసరిగా విద్యార్థులు యోగా చేస్తూ ప్రతియొక్క విద్యార్థి తన ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు అదే విధంగా నరేందర్ కు మరియు తల్లిదండ్రులైన శ్రీరామ్,అరుణ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు అకాడమిక్ డైరెక్టర్ సుజాత మాట్లాడుతూ సాయి ఎక్స్ లెంట్ స్కూల్ నందు యోగా క్లాసులు నిర్వహించడంతో పాటు ప్రతి విద్యార్థి చదువుతో పాటు వారి ఆరోగ్యం పై దృష్టి పెట్టి చదువులో నవోదయ, గురుకులాలకు కోచింగ్ ఇస్తూ పేద విద్యార్థులకు నిత్య అందదండలు ఉంటున్నాయని తెలిపారుఈ కార్యక్రమంలో అధ్యాపక బృందమైన శివ కుమారి, అనిత,నబీన,జమున, సాహితి,దుర్గా భవాని భాను నవ్య,హరిత తదితరులు పాల్గొన్నారు.

జగదాంబ ఫ్యాషన్ డిజైనింగ్ ను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి

అక్టోబర్ 24(నిజం చెపుతాం న్యూస్) వైరా జూలూరుపాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండల కేంద్రం నందు నూతనంగా ఏర్పాటు చేసిన జగదాంబ ఫ్యాషన్ డిజైనింగ్ ను రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి ఈ సందర్భంగా బోటిక్ సెంటర్ నందు ప్రత్యేక పూజలు నిర్వహించి,కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మగ్గం వర్క్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించి బోటిక్ ప్రోప్రైటర్ నాగమణికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకట రెడ్డి ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమురి కోటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు వేల్పుల నరసింహారావు,బానోత్ చందా నాయక్,పోతురాజు నాగరాజు,యువజన కాంగ్రెస్ నాయకులు మద్దిశెట్టి వంశీ, భూక్యా అమ్మ నాయక్, పూరేటి తిరుపతిరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా డి సీతాలక్ష్మి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలిగా కొనసాగుతున్న సీతాలక్ష్మి

భద్రాచలం అక్టోబర్ 24 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాచలం పట్టణ ఐద్వా కార్యదర్శి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీత లక్ష్మి తిరిగి మళ్ళీ ఎన్నికయ్యారు. ఈనెల 21 22 23వ తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరిగిన ఐదవ రాష్ట్ర నాలుగో రాష్ట్ర మహాసభలలో మూడో రోజు నూతన కమిటీని ఎన్నుకోగా రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా బీ సీత లక్ష్మిని మహాసభ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.భద్రాచలం ఏజెన్సీలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న సీతాలక్ష్మి తెలంగాణ ఐదవ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నిక కావడంతో ఈ ప్రాంత ఉద్యమాలు మరింత బలోపేతం అయ్యే అవకాశం స్పష్టంగా కనబడుతుంది. సీత లక్ష్మీ రాష్ట్ర కమిటీకి ఎన్నికవ్వటం పట్ల పట్టణంలోని పలువురు అభ్యుదయ బావ మహిళా నేతలు మహిళా వైద్య నిపుణులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.మహిళా ఉద్యమాలను బలోపేతం చేస్తాండి సీతాలక్ష్మిఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలు గత నెలలో భద్రాచలం పట్టణంలో ఉత్తేజ పూరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించారు ఆస్ఫూర్తితో కొత్తగూడెం పట్టణంలో మూడు రోజులపాటు రాష్ట్ర మహాసభలు సైతం ఉద్యమస్ఫూర్తితో విజయవంతం చేశాం. నాలుగవ రాష్ట్ర మహాసభలలో మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి ఎనిమిది వందల మంది ప్రతిదిన సమక్షంలో పలుతీర్మానాలనుఆమోదించుకున్నాం.ప్రధానంగా మోడీ హయాంలో మహిళల స్వేచ్ఛ అంతకంతకు హరించకపోతున్న నేపథ్యంలో మహిళా స్వేచ్ఛ కోసం ప్రత్యేక ఉద్యమాలు నిర్వహించాలని తీర్మానించాం అదేవిధంగా మహిళలపై బాలికలపై జరుగుతున్న అగత్యాలకు వ్యతిరేకంగా ప్రత్యేక చట్టాల కోసం ఉద్యమించాలని నిర్ణయించాం. మహిళా రక్షణ కోసం మహిళా స్వేచ్ఛ కోసం మహిళా శ్రమకు కావలసిన గుర్తింపు కోసం చేయవలసిన పోరాటాలను ఈ మహాసభలో కర్తవ్యాలుగా తీసుకున్న నేపథ్యంలో రానున్న కాలంలో మహిళ ఉద్యమాలను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తాం.

సి కత్తిగూడెం ర్యాంపులో ఏం జరుగుతుంది..?

- డీ సిల్టింట్ పేరిట నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు..?
- డీ సిల్టింట్ పేరిట ఆదివాసీ మహిళ సంఘాలు లబ్ది పొందుతున్నాయ..?
- అన్ని సక్రమమే అయినప్పుడు అధికారులకు, నాయకులకు డబ్బులు ఎందికిచ్చినట్లు..?
- ఫారెస్ట్ ల్యాండ్ ఉందనే ఆరోపణల్లో నిజమెంత..?

చర్ల అక్టోబర్ 24 (నిజం న్యూస్) డిసిల్టింగ్ పేరిట చర్ల మండలం సి కత్తిగూడెం కేంద్రంగా నడుస్తున్న ఇసుక ర్యాంపులో నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపడుతున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి...తెలంగాణ రాష్ట్ర మైనింగ్ పాలసీ 2014, తెలంగాణ రాష్ట్ర ఇసుక మైనింగ్ పాలసీ 2015ని అనుసరించి నీటిపారుదల ప్రాజెక్టుల ప్రాంతంలో సిల్టింట్ చెయ్యడానికి ప్రభుత్వం టెండర్ ప్రక్రియ చేపట్టింది..అందులో భాగంగానే టిజిఎండీసీ ద్వారా ఇసుక తవ్వకాలకు మార్గదర్శకాలు జారీ చేసింది.సి కత్తిగూడెం గిరిపుత్ర మహిళ సొసైటీ పేరిట డిసిల్టింగ్ అనుమతులు మంజూరయ్యాయి.. ఇంతవరకు బానే ఉన్నప్పటికీ తదనంతరం నుండే అసలు కథ మొదలైదంనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.కొందరు బాడబాబులు లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ఈ ఇసుక తవ్వకాలకు తెరలేపారు...అలా అనుమతులు వచ్చాయో లేదో ఇలా తమ గుప్పిట్లోకి తీసుకున్నట్లు వినికిడి కొందరు బాడ బాబులు గిరిజన మహిళలకు పైసలు ఆశచూపి పెద్దమొత్తంలో దండుకోవడానికి పథకం వేశారనే ఆరోపణలు ఉన్నాయి.మహిళా సంఘాల ద్వారా గ్రామాలు లబ్ది పొందాలనే ఉద్దేశంతో ఇసుక సిల్టింట్ పేరిట ఇసుక తవ్వకాలకు అనుమతులు మంజూరు చేసింది... అయితే గ్రామాల అభివృద్ధి దేవుడెరుగు కనీసం సొసైటీ సభ్యులకు ఆయా ఇసుక ర్యాంప్ లో సరైన ఉపాధి లేకుండా పోయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ప్రభుత్వం ఒకటి తలిస్తే అధికారులు మరోటి తలిచారు.ఇసుక ర్యాంప్ ను మొత్తం బడాబాబులకు అర్పించారనే చెప్పాలి.ఇందుకు ముఖ్య పాత్ర లోకల్ ఎమ్మెల్యేలు వహించినట్లు తెలుస్తోంది.దానికి పరిహారంగా పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్లు సమాచారం.

- 1/70 చట్టాలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు...

ఏజెన్సీలో గిరిజన చట్టాలకు లోబడి ఇసుక తవ్వకాలు చేపట్టాలని ఇందుకు అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని ఆయా ఆదేశాల్లో అధికారులు స్పష్టంగా పేర్కొన్నారు... కానీ వాటిగురించి పట్టించుకునే నాథుడే లేడని చెప్పాలి... రైజింగ్ కాంట్రాక్టర్ల పేరిట రంగప్రవేశం చేసిన పలువురు నాయకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఇసుక తవ్వకాలు చేసే ప్రదేశంలో సీసీ కెమెరాలు పెట్టాలని ఆదేశాల్లో పేర్కొన్నప్పటికి ఎవరు పట్టించుకోలేదని చెప్పాలి... ఇదిలా ఉంచితే గోదావరి పరివాహక ప్రాంతంలో గల ఫారెస్ట్ భూముల్లో ఇసుక తవ్వకాలు చేపడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి నిజానిజాలు తేల్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గణపతి ముందు గుంజీళ్ళు ఎందుకు తీయాలి? చక్రం ఇంకెక్కడుంది మామయ్య నేను తినేసాగా

(ప్రాయోజిత వ్యాసం)

అక్టోబర్ 24 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలంపార్వతీదేవి,శ్రీమహావిష్ణువు అన్నచెల్లెళ్ళు ఒకసారి శ్రీ మహావిష్ణువు తన బావగారైన శివుడిని కలవడానికి కైలాసానికి వెళ్ళాడు వెళ్తూనే తన చేతిలో ఉన్న సుదర్శన చక్రాన్ని,గద మొదలైన ఇతర ఆయుధాలను ఒక పక్కన విడిచిపెట్టాడుఅక్కడే బాలగణపతి ఆడుకుంటున్నాడు గణపతి చాలా అల్లరివాడు బంగారు కాంతులతో వెలిగిపోతున్న సుదర్శన చక్రం చట్టుక్కున నోట్లో వేసుకుని,మౌనంగా కూర్చున్నాడు మాటల మధ్యలో తన చక్రం గుర్తొచ్చిన విష్ణువు ఎక్కడుందని వెతకడం మొదలుపెట్టాడుఏం వెతుకుతున్నావు మావయ్యా!అని గణపతి అనగా,సుదర్శన చక్రాన్ని వెతుకున్నా అన్నాడు శ్రీ మహావిష్ణువుఇంకెక్కడుంది మావయ్యా చక్రం!నేను తినేశాగా!అని నవ్వేశాడు గణపతి విష్ణువుకేమో గణపతి అంటే మహాఇష్టం గణపతిని ఏమి అనలేడు అందువల్ల 'బాబ్బాబు!అది రాసక్షులను హడలుగొట్టి,సంహారం చేసే మహాసుదర్శనం,దాన్ని బయటకు విడిచిపెట్టు నాయనా'అని నానారకాలుగా బ్రతిమాలాడు విష్ణువుగణపతి పట్టువదల్లేదుఇక చేసేది లేక విష్ణువు తన కుడి చేతితో ఎడమ చెవిని,ఎడమ చేతితో కుడిచెవిని పట్టుకుని గణపతి ముందు గుంజీళ్ళు తీశాడు విష్ణువు చేసే పని గణపతికి విచిత్రంగా అనిపించడమే కాకుండా, విపరీతమైన నవ్వు తెప్పించింది గణపతి కడుపు నొప్పించేంతగా నవ్వాడుఇలా నవ్వడంలో ఆయన కడుపులో ఉన్న సుదర్శన చక్రం బయటపడడంతో ఊపిరి పీల్చుకున్నాడు శ్రీ మహావిష్ణువు అప్పటి నుంచి గణపతి ముందు గుంజీళ్ళు తీసే సంప్రదాయం వచ్చింది గణపతి ముందు గుంజీళ్ళు మొట్టమొదట తీసింది విష్ణువే ఈ విధంగా శ్రీమహావిష్ణువు చేత గుంజీళ్ళు తీయించిన గణపతి మనల్ని అనుగ్రహించుగాక గణపతి ముందు తీసే గుంజీళ్ళలో ఆరోగ్య రహస్యం కూడా ఉంది గుంజీళ్ళు తీయడం వల్ల మెదడుకు రక్తప్రసరణ బాగా జరిగి మేధస్సు వృద్ధి చెందుతుందిజయ గణేష పాహిమాం జయ గణేష రక్షమాం.

సమైక్యతకు నిదర్శనం సకల ఉద్యోగుల సమారాధన

- అందరూ పాల్గొని విజయవంతం చేయాలి.
- మెడికల్ సువరింటెండెంట్ డాక్టర్ కృపాఉష.
- తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ ఏ లక్ష్మణ్ వీరయ్య సహాయకురాలు లాహిరి, ఆవిష్కరించారు
- పోలీస్ సిబ్బంది లతో పోలీస్ స్టేషన్ లో ఎస్సై కూచిపూడి జగదీష్ పోస్టర్ కరపత్రాన్ని అవిష్కరించారు

నిజం చెబుతాం న్యూస్ అక్టోబర్ 24 తిరుమలాయపాలెం,,సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరగతలపెట్టిన వనసమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి జి వి వి పి హాస్పిటల్ మెడికల్ సువరింటెండెంట్ డాక్టర్ కృపాఉష కోరారు. తిరుమలాయపాలెం %ఒ+ ఎఫ్% హాస్పిటల్ లో గురువారం నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం లో భాగంగా జరప తలపెట్టిన వనసమారాధన కార్యక్రమానికి సంబందించిన గోడపత్రిక, కరపత్రాన్ని మెడికల్ సూపరింటెండెట్ కృపాఉష ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐక్యతకు మారుపేరుగా జరిగే ఈ కార్యక్రమం లో ప్రతీ ఉద్యిగి పాల్గొని సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని చాటిచెప్పాలని ఆమె ఆకాంక్షించారు. కార్యకమంలో డాక్టర్ అమర్ సింగ్, డాక్టర్ ఎం నాగేశ్వరరావు, డాక్టర్ రాజకుమార్, %టచీ+హాం% నాయకులు జడ్ ఎస్ జయపాల్, బుసా చంద్రశేఖర్, బిట్టా ప్రవీణ్, హెడ్ నర్స్ దయమణి, విజయలక్ష్మి, రాజేశ్వరి, ల్యాబ్ ఇంచార్జ్ వి వీరయ్య, రేడియో గ్రాఫర్ ఎం చంద్రశేఖర్, కొప్పుల దిలీప్, దూప్సింగ్, స్టాఫ్ నర్స్ లు స్వర్ణలత, ఝాన్సీ, ఫార్మాసిస్ట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు ఎం పి డి ఓ, తహసీల్దార్, పోలీస్ స్టేషన్ లలో ఆవిష్కరణలు.సకల ఉద్యోగుల సమారాధన కార్యక్రమానికి సంబందించిన గోడ పత్రికలు,కరపత్రాలను ఎం పి డి ఓ కార్యాలయ సువరింటెండెంట్ శారదదేవి, ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సహాయకులు శ్రీనివాస్, ఎపిఎం అలివేలు మంగ, మండల వ్యవసాయధికారి సీతారామిరెడ్డి, పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ ఏ లక్ష్మన్, వీరయ్య, సహాయకురాలు లాహిరి, ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ లఎస్ ఐ కూచిపూడి జగదీశ్ పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన సిసి రోడ్డు డ్రైనేజీ మంజూరు చేయాలని ఈవో కి వినతి పత్రం అందుచేత

ద్రాచలం అక్టోబర్ 24 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణం జగదీష్ కాలనీ 19వ వార్డులో ప్రజల అవసరం రిత్యా మసీదు వెనుక భాగంలో ఎన్నో ఏళ్లుగా సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. అట్టి ప్రాంతంలో నూతనంగా సిసి రోడ్డు డ్రైనేజీ మంజూరు చేయాలని ఆ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలోగ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావుకి వినతి పత్రం అందజేశారు.వినతి పత్రంస్వీకరించిన ఈవో శ్రీనివాసరావు స్పందించి. స్వయంగా వచ్చి పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారుఈ వినతి పత్రం అందజేసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అయినాల రామకృష్ణ.కాలనీ మహిళలు కోటపాప.ఎస్కే తస్లీమా. యన్నం సరోజిని.తదితరులు ఉన్నారు.

ఎంపీడీవో, ఎంఈఓలను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

బోనకల్: అక్టోబర్ 24. నిజం చెపుతాం: నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య లను, టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. రాజకీయాలకతీతంగా మండల ప్రజలకు సహాయ సహకార అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోత్ కొండ, రైతు సమన్వయ కమిటీ మాజీ కోఆర్డినేటర్ వేమూరి ప్రసాద్, మండల నాయకులు కాకాని శ్రీనివాసరావు, రావినూతల మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, సీనియర్ నాయకులు పారా ప్రసాద్, ఇటికాల శ్రీను, కొనకంచి నాగరాజు, యంగల కనకయ్య, బెజవాడ మల్లికార్జునరావు, గద్దెల రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్మెంట్ పార్లమెంట్ కమిటీ సభ్యులుగా డాక్టర్ మల్లు రవి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 24 (నిజం చెపుతాం) భారత పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన స్కిల్ డెవలప్మెంట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులుగా నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మన రాష్ట్రములో స్కిల్ డెవలప్మెంట్ కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని మల్లు రవి తెలిపారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 24 (నిజం చెపుతాం)విద్యార్థులు తమ లక్ష్య సాధనకు విద్యార్థి దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి బుక్స్ చదవడం అలవర్చుకోవాలని, అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని జిల్లా రావుల గిరిధర్ ఐపీఎస్ విద్యార్థులకు సూచించారు.గురువారం రోజు వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విన్నపం మేరకు పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడం తో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను,వారికి సంబంధించిన బుక్స్ ను చదవడం అలవర్చుకోవాలని మరియు విద్యార్థిగా ఎదిగే క్రమం లో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టు లలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దు అని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడం తో పాటు మానసికంగా బాధను కలగజేస్తుంది అని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక డ్రీమ్ ను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితం లో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫేలుర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమం లో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల పై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని,విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయలని తద్వారా ఫిజికల్ గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు.మీ తల్లదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాలి అని అన్నారు.మరియు హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారు అనీ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు.ఆనంతరం విద్యార్థులు చదువులో, జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీ ని అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ విద్యార్థి దశ లో ఎదురయ్యే సమస్యలను ఎలా అధికమించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ వనపర్తి ప్రజలకు ఏలాంటి సేవలు చేయలని అనుకుంటున్నారు అన్న విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అనుకునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం లో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జగన్ నాయక్, మెకానికల్ హెచ్ ఓ డి,శ్యామ్ రావు,కళాశాల అధ్యాపకులు మరియు 500 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఫిలిం సొసైటీ ప్రెసిడెంట్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వీరబోయిన రజిత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 24(నిజం చెబుతాం)సీనియర్ జర్నలిస్ట్,కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ ప్రెసిడెంట్ ,(బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నాం ప్రభాకర్ గౌడ్) సోదరుడు పొన్నాం రవి చంద్ర ని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వీరబోయిన రజిత,

జర్మన్ పార్ల మెంట్ ప్రతినిధులతో జుక్కల్ ఎమ్మెల్యే భేటీ

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ అక్టోబర్ 24 రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన జర్మన్ పార్లమెంటు లతో వ్యాపార ప్రతినిధులతో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గురువారం భేటీ అయ్యారు హైదరాబాదులో జరిగిన సదస్సు లో రాష్ట్ర ప్రభుత్వం విధి విధానాలు పథకాలు ఉపాధి అంశాలు పెట్టుబడులు తదితర అంశాలు చర్చించారు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌర సరఫరా ల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రితో అనంతరం మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు నిజాంసాగర్ ప్రాజెక్టును పర్యాట కేంద్రంగా మార్చాలని కోరినట్లు సమాచారం ఇచ్చినారు అనంతరం వరి కొనుగోలు పై చర్చించారు ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు

స్మశానవాటికలలో మున్సిపల్ సిబ్బంది సహాయంతో శుభ్రం చేపించిన స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 24(తెలంగాణ పత్రిక) దీపావళీ ఆల్ సోల్స్ డే సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో లక్ష్మీనగర్ కాలనీ హిందూ మరియు క్రైస్తవ స్మశానవాటికలలో మున్సిపల్ సిబ్బంది సహాయంతో శుభ్రం చేపించిన స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ పూర్వీకులను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులను సమాధి చేసిన ప్రదేశంలో దీపాలు వెలిగించి హిందూ కుటుంబ సభ్యులందరూ సమాధుల వద్దకు వెళ్లి పూలతో సమాధులను అలంకరించి, పండుగ రోజు కుటుంబ సభ్యులంతా సాయంత్రం అక్కడే గడుపుతారని అన్నారు. అదే విధంగా క్రైస్తవ సోదరులు కూడా వారి కుటుంబంలో చనిపోయిన వారి గౌరవార్థం జ్ఞాపకార్థం వారిని స్మరించుకుంటు ఆల్ సోల్స్ డేని జరుపుకుంటారని కావున ఈ రెండు కార్యక్రమాల దృష్ట్యా ఇక్కడకు వచ్చే హిందూ క్రైస్తవ సోదరులకు సౌకర్యార్థం ఈ యొక్క స్మశానవాటికలు శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు సిబ్బందితో పాటు జవాన్ యాదగిరి ఎస్ఎస్సి గోవర్ధన్ రెడ్డి స్థానిక నాయకులు వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ధృతరాష్ట్రుడి పాలన, రైతుల బతుకులు అస్తవ్యస్తం ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 24(నిజం చెబుతాం) తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు సగానికి పైగా వ్యవసాయం పై ఆధారపడిన రైతులు గత భారస పాలనలో పడ్డ కష్టాలను తమ రాజకీయ పెట్టుబడిగా చేసుకొని రైతు రుణమాఫీ,ఎకరానికి 7500 రైతు పెట్టుబడి సహాయం వంటి వాటి విషయంలో పూర్తిగా విఫలం అయిన రేవంత్ సర్కార్ రైతుల కష్టాలే పెట్టుబడిగా పండించిన పంటలకు 500 బోనస్ ఇస్తామన్న హామీ విషయంలో 15 రోజుల కింద మొదలైన కొనుగులు సెంటర్లు రైతుల కష్టాలను రెట్టింపు చేశాయి తప్పించి వారి కష్టార్జితానికి తగిన ప్రతిఫలం మాత్రం లభించడం లేదు అని,తెలంగాణ ఆర్థిక ముఖ చిత్రానికి జీవనాడి వంటి వ్యవసాయం పట్ల శీతకన్ను ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ చేతకాని ప్రభుత్వం తప్పుకోవాలని హెచ్చరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి....గురువారం ఘట్కేసర్ మండలం ఎదులాబాద్,మాదారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను సందర్శించి రైతులు పడుతున్న కష్టాలను విని బిజెపి పార్టీ తరపున పంట కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న అలసత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు,

చెంగిచెర్లలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 24(నిజం చెబుతాం) చెంగిచెర్ల లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈటెల రాజేందర్,చామకూర మల్లారెడ్డి, మేయర్ తోటకూర అజయ్ యాదవ్, సింగిరెడ్డి పద్మారెడ్డి బోడుప్పల్ మున్సిపల్ కోర్పోరేషన్ పరిధిలోని చెంగిచెర్ల లో టెక్నిప్ ఎఫ్ఎంసి సంస్థ సహకారంతో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన సముదాయము ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు శ్రీ సింగిరెడ్డి పద్మా రెడ్డి బింగి జంగయ్య యాదవ్ ,కొత్త లక్ష్మీ రవి గౌడ్ ,కొత్త చందర్ గౌడ్ సీసా వెంకటేష్ గౌడ్ సామల పవన్ రెడ్డి ,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి భూక్యా సుమన్ టెక్నిప్ ఎఫ్ఎంసీ సంస్థ ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.పేద విద్యా వికాసం కోసం టెక్నిప్ సంస్థ ఆత్యాధునిక సౌకర్యాలతో తరగతి గదులు నిర్మించి ఎనలేని కృషి చేస్తుందని, అభినందిస్తూ దిన దిన అభివృద్ధి చెందుతున్న చెంగిచెర్ల పరిసర ప్రాంత విద్యార్థులకు పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందని పలువురు ముఖ్య అతిథులు అన్నారు ఈ కార్యక్రమంలో బోడుప్పల్ టిఆర్ఎస్ నాయకులు,బిజెపి నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీరారెడ్డి కాలనీలో ముంపు సమస్య పరిష్కారం,కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 24(నిజం చెబుతాం) చిన్న వర్షం వచ్చినా వీరారెడ్డి నగర్ కాలనీ పూర్తిగా మోకాళ్లలోతు నీళ్లు నిలిచి ఉంటున్నాయి. వర్షం వచ్చినప్పుడు అల్లా ఇక్కడ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇళ్లల్లోకి నీళ్లు వస్తున్నాయి. ఈ సమస్య పరిష్కరించడానికి సుమారు పదిలక్షల రూపాయల వ్యయంతో ఒకటిన్నర అడుగుల వర్షపు నీటి పైప్లైన్ పనులను చేపట్టడం జరిగింది. కార్పొరేటర్ ఈరోజు జరుగుతున్న పనులను పర్యవేక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రేటర్ బిఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ వర్క్ స్పెక్టర్ విజయకుమార్ కాలనీవాసులు దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

గీత కార్మికులకు కాటమయ్య రక్షా కిట్లను అందించాలని ఎక్సైజ్ ఎస్సై కి వినతి

మాడ్గుల అక్టోబర్ 24(నిజం చెపుతాం)బీ మాడ్గుల మండలంలో గౌడ వృత్తిదారులు అధికంగా ఉన్న నేపథ్యంలో లైసెన్సులు కలిగిన ప్రతి ఒక్క గీతా కార్మికునికి కాటమయ్య రక్షా కిట్లను అందించాలని కోరుతూ గురువారం ఆమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో మాడుగుల ఎస్సై అరుణ్ కుమార్ కు వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులతో కలిసి మాజీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చొరవతో మాడుగుల మండలానికి అర్హులైన 18 వందల గిత వృత్తిదారులకు ఎక్సైజ్ శాఖ ద్వారా ట్యాబ్ టెస్టులు నిర్వహించి లైసెన్సులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. లైసెన్సులు మంజూరైన వారికి పూర్తిస్థాయిలో కాటమయ్య కిట్లు అందలేదని, లైసెన్సులు లేని గీతా కార్మికులకు మరొకసారి ట్యాబ్ టెస్టులు నిర్వహించి లైసెన్సులు మంజూరు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్క గీతా కార్మికునికి కాటమయ్యకిట్లను అందించాలని ఎస్సైకిచ్చిన వినతి పత్రంలో ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

వీధి లైట్ల నిర్వహణలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

శేరిలింగంపల్లి, అక్టోబర్ 24 (నిజం చెపుతాం) : - శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మసీదు బండలో రాత్రి పూట వెలుగవలసిన వీధిలైట్లు పగటి వేళలో నిత్యం వెలుగులు విరమ్ముతున్నాయి ఈ విదంగా వెలగడం వల్ల వీధి లైట్స్ పాడైపోతున్నాయి, ఈ వీధి లైట్ల నిర్వహణలో అధికారులు పట్టించుకోవడంలేదని , వీలైనంత త్వరగా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని, ఉన్నత అధికారులు, స్పందించాలని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎదిగిన పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల గుండెకోత ఓదార్చలేనివి

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

దేవరకద్ర/మదనాపురం అక్టోబర్ 24 (నిజం న్యూస్) మదనాపురం మండల పరిధిలోని తిరుమలయపల్లి గ్రామంలో గత పది రోజుల క్రితం నాయిని జ్యోతి గుండెపోటుతో అకాల మరణం చెందగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం మృతి చెందిన జ్యోతి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో ఆడుతూ పాడుతూ సంతోషంగా జీవించే సమయంలో హఠాత్తుగా మరణించిన జ్యోతి మరణం కుటుంబానికి తీరని లోటు మిగిలిందన్నారు. ఎదిగిన కూతురు కొడుకును పోగొట్టుకున్న తల్లిదండ్రుల ఎవరు ఓదార్చలేని గుండెకోత కుటుంబాలకు భగవంతుడు విధించడం అత్యంత బాధాకరమని అన్నారు. పరమర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తోపాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

డాక్టర్ ఆర్య స్ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, అక్టోబర్ 24(నిజం చెబుదాం) డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని వెర్టెక్స్ పెర్ల్ డాక్టర్ ఆర్య స్ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.దంతాల సంరక్షణ కోసం వచ్చే ప్రజలకు అందుబాటులో వుంచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావని రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి వెంకట హరి తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్ జిల్లా హమాలి వర్కర్స్ సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, అక్టోబర్ 24(నిజం చెబుతాం) ఆర్టీసీ క్రాస్ రోడ్ లో సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన హైదరాబాద్ జిల్లా హమాలీ వర్కర్స్ మీటింగ్ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు హమాలీ శ్రీనివాస్ , వేతన కమిటీ మాజీ చైర్మన్ నారాయణ ఎస్ వి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థుల చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

- మల్లాపూర్ డివిజన్ కి చెందిన ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కుల పంపిణీ

- స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ అక్టోబర్ 24(నిజం చెబుతాం)మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ కి కావ్య పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ ఎంబీబీఎస్ చదువుతుంది.అలాగే భవాని నగర్ కి చెందిన అఖిల ఆలేటి విశ్వ రేతన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ యాదద్రి భువనగిరి వరంగల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించడం జరిగింది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు ఇద్దరికీ 60 వేల చెక్కులను అలాగే ఒక్కరికీ 29 వేల ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కటార్ల భాస్కర్ , బొదాసు నరేష్ , లక్ష్మి నారాయణ ,శ్రీశైలం యాదవ్ , దయాకర్ రెడ్డి, వాసు , ధర్మారెడ్డి , ఉస్మాన్ కాలనీ వాసులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన పలువురు అంగన్వాడీ హెల్పర్స్ ని అభినందించిన రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ అక్టోబర్ 24 నిజం చెపుతాం ప్రతినిధి అంగన్వాడీ హెల్పర్ నుండి అంగన్వాడి టీచర్ గా నియమితులైన వారిని అభినందించిన రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అంగనన్వాడి హెల్పర్ నుంచి అంగన్వాడీ టీచర్ గా నియమితులైన వారు రహమత్ నగర్ డివిజన్ లో ఉన్న కార్పొరేటర్ కార్యలయం లో కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి నూతనంగా అంగన్వాడీ టీచర్ గా నియమితులైన బి నీలమ్మ జె పుణ్యవతి బి నాగరాణి వై సావిత్రి వారికీ స్వీట్స్ తినిపించి అభినందించారు

రహమత్ నగర్ జంక్షన్ అభివృద్ధి కోసం అభ్యర్థన

జూబ్లీహిల్స్ అక్టోబర్ 24 నిజం చెపుతాం ప్రతినిధి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ డివిజన్కు చెందిన స్థానిక వ్యాపారుల బృందం కార్పొరేటర్ సీఎన్ రెడ్డిని కలిసి జంక్షన్ను వెంటనే అభివృద్ధి చేయాలని కోరారు వ్యాపారవేత్తలు ప్రస్తుత జంక్షన్ కారణంగా ఎదుర్కొంటున్న సవాళ్లను రద్దీ మరియు ప్రయాణికుల అసౌకర్యాన్ని కలిగిస్తోంది మరియు మా వ్యాపారాలపై ప్రభావం చూపుతోంది రహమత్ నగర్ వద్ద జంక్షన్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరుతూ కార్పొరేటర్కు వినతి పత్రం అందించారు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సానుకూలంగా స్పందించి అవసరాలను పరిశీలించేందుకు స్థల సందర్శన నిర్వహించారు సమస్య పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానని వ్యాపారులకు హామీ ఇచ్చారు.

రహమత్ నగర్ డివిజన్లో పెండింగ్లో ఉన్న పనులపై చర్చ

జూబ్లీహిల్స్ అక్టోబర్ 24 నిజం చెపుతాం ప్రతినిధి రహమత్ నగర్ డివిజన్లో పెండింగ్లో ఉన్న పనులపై చర్చించేందుకు ఏఈ భరత్ వర్మ్ ఇన్స్పెక్టర్ వాణిదర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో ఆయన కార్యాలయంలో సమావేశమయ్యారు పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సిఎన్రెడ్డి అధికారులను కోరారు ముఖ్యంగా రహమత్ నగర్ డివిజన్లో సీసీ రోడ్డు పనులు మంజూరయ్యాయని ఇందుకు కృషి చేసిన కార్పొరేటర్ సీఎన్ రెడ్డిని అధికారులను స్థానిక నాయకులు అభినందించారు రహమత్నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్రెడ్డి రహమత్నగర్లో ఆక్రమణలు తొలగించి ఎక్స్ రోడ్డు విస్తరణపై దృష్టి సారించారు డివిజన్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే తన ప్రధాన లక్ష్యం

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

మాడ్గుల అక్టోబర్ 24 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని ఫిరోజ్ నగర్ గ్రామస్తులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో గురువారం కలిసి ఫిరోజ్ నగర్ నుండి ముద్విన్ వరకు మట్టి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ ను ఆదేశించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాతం రాజు, సీత పెద్దయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అద్దెకు ఆర్టీసీ బస్సులు: డిపో మేనేజర్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 24 (నిజం చెపుతాం) : - వివాహాది శుభకార్యాలకు ఆర్టీసీ మియాపూర్- 2 డిపో నుంచి బస్సులను అద్దెకు ఇవ్వనున్నట్లు మేనేజర్ వెంకటేశం ఓ ప్రకటనలో తెలిపారు. మియాపూర్, బాచుపల్లి, గండిమైసమ్మ, నిజాంపేట్, పటాన్చెరు, బీహెచ్ఎల్, రామచంద్రాపురం తదితర ప్రాంతవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 35 మంది ప్రయాణికులుంటే ఇళ్ల వద్దకే బస్సులు పంపిస్తామన్నారు. వివరాలకు 8008336063, 9059162162, 8008430202 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పార్టీ మారే గానే ప్రజా సమస్యలు మర్చిపోయిన ఎమ్మెల్యేను ప్రశ్నించిన మరబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పాపిరెడ్డి కాలనీలో ఈరోజు మన బీ ఆర్ ఎస్ యువ నాయకుడు మరబోయిన రవి యాదవ్ పర్యటించి అక్కడ ఉన్న అండర్ పాస్ బ్రిడ్జ్ సమస్యపై గొంతెత్తి మాట్లాడడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి కానీ తక్కువ కావట్లేదు గత 20 ఏళ్ల నుండి ప్రతి ఒక్క నాయకుడు పదవిలో ఉన్నప్పుడు దాన్ని వచ్చి చూడడం జరుగుతుంది మంచి చేస్తామని చెప్పడం జరుగుతుందని ఇంతవరకు ఎటువంటి అధికారి గాని ఏ పార్టీ నాయకుడు గాని పట్టించుకోవడమే జరగలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి పార్టీలు మారుతున్నారు గాని ఎటువంటి ఒక్క నాయకుడు కూడా వచ్చి దాని మారుద్దాం అని చెప్పి ఒక అడుగు ముందుకు వేయడం జరగట్లేదు. ఎంతో మందికి రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుంది ఎంతోమంది ఈ పాపి రెడ్డి కాలనీ వాసులకు మరియు వలస వచ్చిన కూలీలే వాళ్లకు సహాయం చేయకపోగా వాళ్ళని ఇంకా ఇబ్బందులు ప్రభుత్వం గురిచేస్తుంది. ఎమ్మెల్యేలు కార్పరేటర్లు పదవి కోసం పాటలు పడుతున్నారు గాని ప్రజల కోసం ఏమాత్రం ఆలోచించడం లేదు. హైడ్రా పేరుతో నిరుపేద ఇల్లులను కూలగొట్టడం వాళ్ళకి ఇబ్బంది పెడుతున్నారు తప్ప దానివల్ల ఏమి మంచి జరుగుతుంది అని గొంతు ఎత్తి ప్రశ్నిస్తున్నాను. రోజుకి 30 వేల నుండి 40000 మంది ప్రజలు వెళ్లేదారి దాని పట్టించుకోవడం లేదు ఈ ప్రభుత్వం ఎన్నో రోజులు ఉండదు మళ్లీ టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది ఈ నాయకులకు ఎలా బుద్ధి చెప్పాలో అలా బుద్ధి చెబుతుంది. 2021 లో 20 లక్షలు పెట్టి మరమ్మత్తులు చెప్పించారని చెప్పారు మన ఎమ్మెల్యే గాంధీ. మరి 20 లక్షలు పెడితే ఇది ఇలానే ఉంటుందా అని మరబోయిన రవి యాదవ్ ప్రశ్నిస్తు ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్య మాటలు చెప్పుతూ ముందుకు సాగుతూ పోతున్నారు ఇప్పటికైనా మీ గల్ల పెట్టెలు నింపుకోకుండా ప్రజల కోసము ఒక రూపాయి ఖర్చు పెట్టడానికి ముందుకు రావాలని కోరుతున్నాను. ఈ అండర్పాస్ బ్రిడ్జి సమస్య పరిష్కరించకపోతే ఇంకా పెద్ద ఎత్తున అందులోనా చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ మన శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మరియు కార్పొరేటర్ ఇంటిని ముట్టడిస్తాము. అదేవిధంగా మన జాతీయ రహదారికి అనుసంధానంలో ఉన్న శేరిలింగంపల్లి ప్రధానమైన అండర్ పాస్ బ్రిడ్జి కింద కూడా ఈరోజు పర్యటించడం జరిగింది అండర్ పాస్ పనులు జరుగుతున్నాయి అని ప్రజలుకు చెబుతూ కనీసం భద్రత చర్యలు చేపట్టకుండా హలాగేయ్ రైట్ సైడ్ కాలువను తెరిచి ఉంచారు. ఎవరైనా దురదృష్టవశతం ఏ వాహనం గానీ తెరిచి ఉన్న కాలువ లో పడితే ఆ గుంతలో మనిషి కనిపించేనంతగా లోతుగా కలవ ఉంది . అయినా ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు రోజుకి మూడు నుంచి నాలుగు లక్షల వాహనాలు ఐటి ఉద్యోగులు, స్కూల్ బస్సులు, కాలేజీ బస్సులు, ఎక్కువ రద్దీ ఉండే ప్రదేశం ఆయనే ఈ ప్రభుత్వం ఎటువంటి వాటిని చర్య తీసుకోవడం లేదు. ఎన్నిసార్లు చెప్పినా నిమ్మకు నీరెట్టినట్టే ఈ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తుంది. అలాగే ఈ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను ప్రజలకు

అందించకుండా ఎంతో ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ కార్యక్రమంలో కే. ఎన్ రాములు,రాజేశ్వరమ్మ, లింగం శీను,బుయ్య మల్లేష్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్,ప్రసాద్, శ్రీశైలం యాదవ్,నవీన్ గౌడ్, చారి, గడ్డం శ్రీను, ప్రభాకర్ గౌడ్,రాజు, రమాదేవి, శేషికాల, సుజాత గౌడ్,స్వరూప,దివ్య, నీరూప,సుజాత, సాయి నందన ముదిరాజ్, పల్లోళ నరసింహా రెడ్డి,రెవెళ్ల జమ్మయ్య తదితరులు పాలుగోన్నారు.

పేదల కోసం బుల్డోజర్ కు అడ్డంగా పండుకుంటాం...

- పెద్దలను వదిలేసి పేదలపై కాంగ్రెస్ సర్కార్ ప్రతాపం...

- మూసి బాధితులకు బంజారాహిల్స్ లో ఇండ్లు కట్టిస్తే నో అభ్యంతరం...

- ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి...

గండిపేట్, అక్టోబర్ 24 (నిజం చెపుతాం): పేదలు 40 ఏళ్లు కాయ కష్టపడి, పైసా పైసా కూడా పెట్టి, కట్టుకున్న ఇంటిని కూలిస్తే, ఊరుకునేది లేదని బుల్డోజర్ కి అడ్డంగా పండుకొని పేదల ఇండ్లను కాపాడుకుంటామని బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెద్దలను వదిలేసి పేదలపై కాంగ్రెస్ సర్కార్ ప్రతాపం చూపుతోందని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. శుక్రవారం మధ్యాహ్నం కార్వాన్ ఇన్చార్జి అమర్ సింగ్, సిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గంజి రఘునాథ్ ఆధ్వర్యంలో కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని జియాగూడ, లంగర్ హౌస్, రాందేవ్ గూడా ప్రాంతాలలో మూసీ బాధితులకు భరోసాన్ని కల్పించారు. లక్షల రూపాయలు పెట్టి గత 30 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన పేదల ఇండ్లను నేడు కూల్ ఇస్తామంటే ఊరుకునేది లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాత్రికి రాత్రి ఇంటికి ముద్రలు వేసి కూలుస్తాంటే ఊరుకోమని హెచ్చరించారు. మూసి బాధితులకు సీఎం రేవంత్ రెడ్డి ఉంటున్న ప్రదేశం బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ లో ఇల్లు కట్టిస్తానంటే అభ్యంతరం లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా ఒక్కో ఇంట్లో ముగ్గురు నలుగురు అన్నదమ్ములు నివసిస్తున్నారని, వాళ్ళందరికీ కలిపి ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇస్తానంటే ఎలా అని, బాధితులకు అది సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ కట్టించిన డబల్ బెడ్ రూములు నాణ్యత లేదని, తన్నితే కూలిపోతుందని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు డబల్ బెడ్ రూమ్ లో బాధితులను ఎలా ఉండు మంటావు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జరిగే బిజెపి మహాధర్నా కార్యక్రమంలో భారీ ఎత్తున బాధితులు తరఫున పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, హైదరాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, గోవర్ధన్ రావు, పూర్ణచందర్రావు, బండారి రాధిక, నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, ఉమారాణి, శకుంతల, భాగ్యరెడ్డి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

చటాన్ పల్లి బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలి

- వెంటనే స్పందించి రైల్వే జీఎంను అదేశించిన కిషన్ రెడ్డి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

షాద్ నగర్ నిజం చెపుతాం ప్రతినిధి ప్రవీణ్ అక్టోబర్ 24 చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ఆగిపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలనీ అదేవిదంగా ఎన్ హెచ్ 44కు వెళ్ళడానికి రైల్వే గేట్ దగ్గర అదనంగా మరొక ఫ్లై ఓవర్ ను మంజూరు చేయాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డికి విన్నవించారు. సికింద్రాబాద్ రైల్వే నిలయంలో జరిగిన సమావేశంలో శ్రీ వర్ధన్ రెడ్డి లేఖను అందజేశారు. కిషన్ రెడ్డి వెంటనే స్పందించి రైల్వే జిఎంను అదేశించారనీ వీడియోకు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. చటాన్ పల్లి బ్రిడ్జి పనులను ఆపడంతో ప్రజలు ఎన్నో రోజులుగా నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. త్వరగా బ్రిడ్జి పనులను పూర్తి చేయాలనీ అదేవిదంగా ఎన్ హెచ్ 44 కు వెళ్ళడానికి అదనంగా ఫ్లై ఓవర్ ను ప్రారంభించాలని అన్నారు.

అధికారుల తో జరిగిన సమీక్షా సమావేశం

శేరిలింగంపల్లి, అక్టోబర్ 24 (నిజం చెపుతాం) : - శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన అన్ని విభాగల అధికారుల తో జరిగిన సమీక్షా సమావేశంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , అడిషనల్ డీసీపీ జయరాం రెడ్డి, గౌరవ డీసీలు ముకుంద రెడ్డి,మోహన్ రెడ్డి, శ్రీ సురేష్, శ్రీమతి సుల్తానా , జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ పోలీస్, ట్రాఫిక్, అర్బన్ బయో డైవర్సిటీ, విద్యుత్, స్ట్రీట్ లైట్స్ మరియు ఇతర విభాగం అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్షా సమావేశం నిర్వహించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

గీత కార్మికులకు కాటమయ్య రక్షా కిట్లను అందించాలని ఎక్సైజ్ ఎస్పై కి వినతి

మాడ్గుల అక్టోబర్ 24(నిజం చెపుతాం)బీ మాడ్గుల మండలంలో గౌడ వృత్తిదారులు అధికంగా ఉన్న నేపథ్యంలో లైసెన్సులు కలిగిన ప్రతి ఒక్క గీతా కార్మికునికి కాటమయ్య రక్షా కిట్లను అందించాలని కోరుతూ గురువారం ఆమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో మాడుగుల ఎస్పై అరుణ్ కుమార్ కు వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులతో కలిసి మాజీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చొరవతో మాడుగుల మండలానికి అర్హులైన 18 వందల గీత వృత్తిదారులకు ఎక్సైజ్ శాఖ ద్వారా ట్యాబ్ టెస్టులు నిర్వహించి లైసెన్సులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. లైసెన్సులు మంజూరైన వారికి పూర్తిస్థాయిలో కాటమయ్య కిట్లు అందలేదని, లైసెన్సులు లేని గీతా కార్మికులకు మరొకసారి ట్యాబ్ టెస్టులు నిర్వహించి లైసెన్సులు మంజూరు చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్క గీతా కార్మికునికి కాటమయ్యకిట్లను అందించాలని ఎస్పైకిచ్చిన వినతి పత్రంలో ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.